Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక


- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 137 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 26-05-2025 పేజీలు :12 వెల :2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## భారత్ లో రెండు కొత్త కరోనా వేరియంట్ల గుర్తింపు



భారతదేశంలో కరోనా వైరస్ మళ్లీ వేగంగా వ్యాప్తి చెందుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా కోవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కేరళ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కరోనా కొత్త వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతోంది.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ జెనోమిక్స్ కన్సార్షియం (ఇన్సాకోగ్) డేటా ప్రకారం దేశంలో రెండు కొత్త వేరియంట్లను గుర్తించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. అనే వేరియంట్లను ఇటీవల భారత్‌లో కనుగొన్నారు. కోవిడ్ వైరస్ కేసు ఒకటి ఏప్రిల్‌లో తమిళనాడులో నమోదయింది. మే నెలలో నాలుగు కేసులను గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఈ రెండు సబ్ వేరియంట్లను వేరియంట్స్ అండర్ మానిటరింగ్‌గా వర్గీకరించింది. చైనా, ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో కోవిడ్-19 కేసుల పెరుగుదలకు కొత్త వేరియంట్లు కారణమని పేర్కొంటున్నారు.

## ఢిల్లీలో కుంభవృష్టి.. రోడ్లు జలమయం



దేశ రాజధాని ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) ఈ తెల్లవారుజామున భారీ వర్షం, ఈదురుగాలులు, ఉరుములతో అతలాకుతలమైంది. వేసవి తాపం నుంచి ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, నగరంలో జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడం, విమాన సర్వీసులు ఆలస్యం కావడం వంటి తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. బలమైన ఈదురుగాలులు, కుండపోత వర్షం కారణంగా వందకు పైగా విమాన సర్వీసులపై ప్రభావం పడింది. శనివారం రాత్రి 11:30 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల మధ్య సుమారు 49 విమానాలను దారి మళ్లించినట్టు విమానాశ్రయ అధికారులు ఆదివారం తెలిపారు. రాత్రిపూట ఏర్పడిన అంతరాయాల వల్ల విమాన కార్యకలాపాలు ఇంకా ప్రభావితమవుతున్నాయని

మిగతా 2లో

# మానవ బాంబులతో మారణహోమానికి కుట్ర

- ◆ విజయనగరం, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, బెంగళూరులో రెక్కీ
- ◆ ఆత్మాహుతి దాడులకు 20 మంది యువకులు సిద్ధం ఉగ్రవాదులు
- ◆ సిరాజ్, సమీర్ విచారణలో సంచలన విషయాలు
- ◆ రెండు దేశాల నుంచి నిందితులకు ఆర్థిక సాయం సోషల్ మీడియా ఖాతాలు, అహిం సంస్థ
- ◆ మూలాలు, విదేశీ ఫోన్ కాల్స్‌పై ఎన్ఐఎ ఆరా




హైదరాబాద్: హైదరాబాద్ సహా ఐదు రాష్ట్రాల్లో మానవ బాంబులతో మారణహోమం సృష్టించేందుకు హైదరాబాద్, విజయనగరంలో పట్టుబడ్డ ఉగ్రవాదులు సిరాజ్, సమీర్ లు వ్యూహ రచన చేసినట్లు తెలిసింది. ఆదివారం మూడో రోజు విచారణలో పలు సంచలన విషయాలు వెల్లడయ్యా యి. హైదరాబాద్ 'ఉగ్ర' కుట్ర కోణం కేసులో తెలంగాణ, ఏపి పోలీసులు, కేంద్ర దర్యాప్తు అధికారుల విచారణ కొనసాగుతోంది. కూపీలాగుతుంటే షా కింగ్ నిజాలు బయటపడుతున్నాయి. దేశంలో ఐదు చోట్ల భారీ పేలుళ్లకు సిరాజ్, సమీర్ కుట్రలు చేశారని సంచలన విషయాలు వెలుగు చూశాయి. విజయనగరం, హైదరాబాద్, ముంబై తో పాటు ఢిల్లీ, బెంగళూరులలో పలుమార్లు నిందితులు ఉగ్రకుట్రకు రెక్కీ నిర్వహించినట్లు తెలిసింది.

విశాఖకు చెందిన రిటైర్డ్ రెవెన్యూ అధికారి పాత్రపై అధికారులు ఆరా తీశారు.

ఈ కుట్రలో కీలక సూత్రధారిగా వరంగల్‌కు చెందిన ఫర్హాన్ వ్యవహరించాడు. యూపీకి చెందిన బాదర్‌తోనూ సిరాజ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. బాదర్, ఫర్హాన్ కోసం నాలుగు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. అహిం అనే సంస్థను స్థాపించిన సిరాజ్ మానవబాంబులుగా 20 మంది యువకులను సిద్ధం చేసినట్లు విచారణలో వెల్లడైంది. 12 మందితో ఏర్పాటైనట్లుగా చెప్పబడుతున్న అహిం సంస్థ సభ్యులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. అయితే వీరికి ఒమన్, సౌదీ నుంచి ఆర్థిక సాయం అందినట్లు తెలుస్తోంది. మ్యాజిక్ లాంథర్ కాన్సెప్ట్ ఆధారంగా అహిం సంస్థ పని చేస్తోందని తేల్చారు. మతోన్మాద భావాలున్న యువతను లక్ష్యంగా చేసుకుని సంస్థ పని చేస్తోందని నిందితుల నుంచి రాబట్టారు. సోషల్ మీడియాలో మత విద్వేష పోస్టులు పెట్టినవారిని గుర్తించి ఈ సంస్థలో చేర్చుకుంటున్నారు. భారతదేశం అంతటా అహిం సంస్థను విస్తరించడమే సౌదీ అరేబియా, ఒమన్ హ్యాండ్లర్‌ల లక్ష్యం. ఇప్పటికే ఏపీ, బీహార్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు మరో రాష్ట్రంలో అహిం గ్రూపును ఏర్పాటు చేశారని విచారణలో ఉగ్రవాది సిరాజ్ నుంచి అధికారులు సమాచారం రాబట్టారు. విజయనగరంలో పేలుళ్లు సక్సెస్ ఐతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పేలుళ్లు జరపడానికి నిర్ణయించారు. ఓ రకంగా చెప్పాలంటే విజయనగరం పేలుళ్లను రిహార్సల్స్ లా భావించారు. ఉగ్రవాదులు సిరాజ్, సమీర్‌లను ఏటిఎస్, ఎన్ఐఎ, ఇంటెలిజెన్స్ అధికారులు ప్రశ్నించారు. ఇద్దరిక

మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర మన దేశ ముఖచిత్రం

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర కేవలం సైనిక చర్య కాదు, అంతకు మించి ఎంతో ఉంది, ఈ ఘట్టం పరివర్తిత గతి భారతదేశానికి ముఖచిత్రం అయిందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. నెలనెలా చివరి వారం ఆకాశవాణి దూరదర్శన్ ద్వారా తన ఆలోచనలను పౌరులతో పంచుకునే 122వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆదివారం ఆయన ప్రసంగించారు. ఆపరేషన్ సిందూరతో ప్రపంచ వేదికపై మన దేశం శక్తి సామర్థాలు, మన సైనిక పాటవం గురించి తెలిసింది. జాతి ధృఢ దీక్ష, ధైర్యసాహసాలు అందరికి తెలిశాయని ప్రధాని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా చాలా కాలంగా ఉగ్రవాదంపై పోరు సాగుతోంది. ఇందులో ఇప్పటి మన సిందూర ఘనీయం అయింది. టెర్రర్‌పై పోరులో ఇది కీలక మైలురాయిగా మారిందని వివరించారు. ఉగ్రవాదుల అణచివేత చర్యలలో కీలక మలుపు ఈ ఆపరేషన్ అని చెప్పారు. మనం పొరుగుదేశం లోతట్టు ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని నిర్దేశిత రీతిలో నిర్ణీత దాడులు చేశాం. ఈ క్రమంలో అమాయక పౌరులకు ఎటువంటి నష్టం కలుగకుండా చూసుకున్నామని తెలిపారు. ఇదే క్రమంలో మనం దేనినైనా సాధించాలనే స్థిర నిర్ణయానికి వస్తే , దీనిని కార్యరూపంలోకి తీసుకువచ్చి తీరుతామని చాటాం అని ప్రధాని తెలిపారు. దేశ రాజధానిలో ఎన్‌డిఎ నేతల కీలక భేటీకి హాజరైన వారు ఈ మన్ కీ బాత్‌ను శ్రద్ధగా ఆలకించారు. ఆపరేషన్ సిందూరతో మన సైనిక శ్రేణుల్లో మరింత స్ఫూర్తి రగులకుంది. జాతియావత్తూ దేశ భక్తి తొణికిసలాడింది. ప్రజలు అంతా కూడా

మిగతా 2లో




## మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలపై తెలంగాణ సర్కారు సీరియస్...

హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ తీరుపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన తీవ్ర ఆరోపణలు కలకలం రేపాయి. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. దేశ ప్రతిష్ఠతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ వచ్చినప్పుడు, కొందరు సంపన్న పురుష స్పాన్సర్లను

మిగితా 2లో

## తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది: - హరీష్ రావు



2లో

## రోళ్లు పగిలే రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

- ముందుగానే ప్రారంభమయిన వానలు వ్యవసాయానికి
- సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల సేకరణలో బిజీ తీరా సమయానికి వర్షాలు కురవకపోతే ఎలా అన్న ఆందోళనలో రైతన్నలు

## మధ్యప్రదేశ్‌లో దారుణ నిర్భయ ఘటన



భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో నిర్భయ ఉదంతాన్ని తలదన్నే ఘటన జరిగింది. ఖాండ్వాలోని ఖాల్వా ఆదివాసీ ప్రాంతంలో గిరిజన మహిళ ప్రత్యక్ష నరకం అనుభవించి , దిక్కులేని చావుకు గురైంది. అక్కడి రోహిణి చౌక్‌లో మహిళపై సామూహిక మానభంగం జరిగింది, మర్మాయవంలో ఇనుపరాడ్ జొప్పించి అమానుష రీతిలో హింసించి ఈ ఇద్దరు పిల్లల తల్లిపై అత్యాచారం జరిగింది. తీవ్ర రక్తస్రావంతో ఆమె ఆ తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులకు అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళ శరీర భాగాలు ఛిద్రం అయి పడి ఉండగా , పక్కన ఉన్న ఇంట్లో ఆమెను తొలుత ఆమె బిడ్డ కనుగొంది. శరీరం పక్కన గర్భాశయం వెలుపలికి వచ్చి ఉంది. అయినా కొన ఊపిరితో చిత్రవధకు గురైంది. ఘటన తెలియగానే గ్రామస్థులు గుమికూడారు. వారి ఫిర్యాదు మేరకుకేసు నమోదైంది. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

# మానవ బాంబులతో మారణహోమానికి కుట్ర

ఒకే తరహా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఉగ్రవాద సంబంధాలు, పేలుడు పదార్థాల కొనుగోలు, ఆర్థిక వనరులు సమకూర్చిన వారి పేర్లు అడిగారు. పేలుళ్ల కుట్రను ఎక్కడ? ఎప్పుడు? ఎలా? అమలు చేసేందుకు ప్లాన్ చేశారని ఇద్దరినీ ప్రశ్నించారు. కొన్ని ప్రశ్నలకు సిరాజ్ ముక్తసరిగా సమాధానాలు చెప్పారని సమాచారం.సిరాజ్ అద్దెకి ఉంటున్న ఇంట్లో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం జిల్లాలోని బాబమెట్ట ఏరియాలో డబుల్ కాలనీలో సిరాజ్ రూమ్ రెంట్ కు తీసుకుని ఉంటున్నాడు. రాత్రి సమయాల్లో కొండ ప్రాంతంలో ఒంటరిగా తిరిగేవాడని స్థానికులు చెబుతున్నారు. అప్పుడప్పుడు పాన్ షాప్‌లలో గుట్కా కొనేవాడని అంటున్నారు. అటు సిరాజ్ తండ్రి రెహ్మాన్‌పై కూడా ఎన్ఐఏ ఫోకస్ చేసింది. రెహ్మాన్ రెండు సార్లు బ్యాంక్ లాకర్ తెరవడానికి ఎందుకు ప్రయత్నించాడన్న కారణాలపై ఎన్ఐఏ ఆరా తీసింది. రెహ్మాన్ పలు మార్లు బ్యాంకుకు వెళ్లడంతో మఫ్టీలో ఓ అధికారిని కూడా ఎన్ఐఏ బ్యాంక్ వద్ద ఉంచింది.మరోవైపు పేలుడు పదార్థాల కేసులో కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంతంలో ముగ్గురు వ్యాపారులను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ముగ్గురూ క్వారీ బ్లాస్టులకు సంబంధించి అనధికారికంగా పేలుడు పదార్థాలు అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి దగ్గరే సిరాజ్ కొన్ని పేలుడు పదార్థాలు కొన్నట్టుగా అనుమానిస్తున్నారు. అయితే సిరాజ్, సమీర్లు ఎక్కడెక్కడ బాంబు బ్లాస్ట్‌కి పన్నాగం పన్నారనే అంశంపై ఎన్ఐఏ ఆరా తీస్తోంది. వారి నెట్‌వర్క్ తదితర అంశాలపై వివరాలను సేకరిస్తున్నారు. ఉగ్రవాద విదేశీ లింకులు, పేలుళ్ల కుట్ర, ఆర్థిక వ్యవహారాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. సోషల్ మీడియా ఖాతాలు, అహీం సంస్థ మూలాలు, విదేశీ కాల్స్‌పై ఆరా తీశారు.

# ఆపరేషన్ సిందూర మన దేశ ముఖచిత్రం

దేశభక్తి భావనను మరింతగా సంతరించుకున్నారు. విదేశాల నుంచి వచ్చే సరుకులను బహిష్కరిస్తూ ఇప్పుడు భారతీయ వస్తువుల పట్ల మక్కువ పెంచుకున్నారని తెలిపారు. ఇప్పుడు దేశం అంతా కూడా ఉగ్రవాదంపై సమైక్యంగా నిలబడింది.

అమానుషకాండ పట్ల ఆగ్రహజ్వాలలు మరింత ప్రజ్వరిల్లాయని తెలిపారు. ఇప్పుడు మనం అంతా కూడా స్వదేశీ ఆదరణకు ప్రతిన తీసుకుందామని ఈ నేపథ్యంలో ప్రధాని పిలుపు నిచ్చారు. ఇది జాతి నిర్మాణ ప్రక్రియగా సాగాలని కోరారు. ఆర్థిక ప్రగతి ఒక్కటే కాకుండా అన్ని రంగాలలో కూడా మన ముందడుగులు మరింత వేగవంతం కావల్సి ఉందని తెలిపారు. వచ్చే నెల 21న (జూన్ 21) అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉంది. ప్రపంచ ప్రజలంతా కూడా ప్రశాంత సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం కోసం యోగాను జీవన క్రమంలో అంతర్లీన ప్రక్రియ చేసుకోవాలని మోడీ పిలుపు నిచ్చారు. ఈసారి మరింత సృజనాత్మక రీతిలో యోగాలో పాలుపంచుకోవాలని , యువత ఉత్సాహం నిర్మాణాత్మక దిశకు సాగేందుకు యోగా ఓ సాధనం అంతకు మించిన మనో సమతుల్య ప్రక్రియ అవుతుందని తెలిపారు. యోగాతో తన దైనందిన అనుబంధాన్ని తెలియచేసుకున్నారు. ఇక గుజరాత్‌లో ఆసియా సింహాల సంఖ్య గత ఐదేళ్లలో గణనీయంగా పెరగడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఇంతకు ముందు వీటి సంఖ్య 674 కాగా ఇప్పుడు ఇవి 674కు చేరాయి. ఇది అత్యంత కీలక పరిణామం. అంతకు మించి ఈ అడవి సింహాల ఉనికి మనకు గర్వకారణం అన్నారు.ప్రధాని మోడీ తమ మన్ కీ బాత్‌లో నక్సలిజంపై ఆపరేషన్ కగారు గురించి ప్రస్తావించారు. నక్సలిజంపై పోరు ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరింది. వచ్చే ఏడాది మార్చి 31 లోగానే మావోయిస్టు సమస్య , హింసాత్మక చర్యల బెడద నుంచి మనం దూరం అయి తీరుతామని ఈ వేదిక ద్వారా ప్రధాని ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలు , విద్యారంగంలో చర్యలు అనేకం సత్ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.నక్సలిజంపై పోరు సమిష్టి కృషితో సత్ఫలితాలను అందిస్తోందన్నారు. దంతేవాడ, గఢ్చిరోలి , కటేజ్హరి వంటి ప్రాంతాలను ఎంచుకుని అక్కడ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో , బస్సు ఇతరత్రా రవాణా సౌకర్యాలు, ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పనతో ఇప్పుడు క్రమేపీ ఈ ప్రాంతాలు మావోయిస్టుల ప్రాబల్యపు చెర నుంచి బయటపడుతున్నాయని తెలిపారు.మహారాష్ట్రలోని కటెజ్హరీలో ప్రజలు ఏళ్ల తరబడి బస్సు సౌకర్యం కోసం ఎదురుచూశారు. అక్కడ బస్సు సౌకర్యం ఏర్పడింది.తొలి బస్సు సర్వీసుకు స్థానికులు సాంప్రదాయక రీతిలో తప్పట్లు తాళాలతో డప్పుల చప్పుళ్లతో స్వాగతం పలికారని తెలిపారు. అదే విధంగా చత్తీస్‌గఢ్‌లోని పలు మారుమూల ప్రాంతాలలో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్స్ సహా అనేక విద్యా సౌకర్యాలు కల్పించారు. దీనితో ఆయా ప్రాంతాలలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు.విద్యార్థులకు సైన్స్, స్పోర్ట్ పట్ల ఉండే ఆసక్తిని గుర్తించి వీటిని నిర్మాణాత్మక రీతిలో ఫలితాల దిశకు మళ్లించడం జరుగుతోందన్నారు. తేనె ఉత్పత్తిలో దేశం మనం అత్యద్భుత విజయం సాధించామని, ఇది ఆరోగ్యకరమైన పరిణామం అని స్పందించారు. మనమంతా తేనెటీగల మిత్రత్వ ధోరణిని ప్రదర్శించాలి. తేనెతెట్టెలను విరివిగా పెంచాలని హితవు పలికారు. ఇక విద్యార్థులు , పసివయస్సు చిన్నారుల్లో షుగర్ వ్యాధి నివారణ ఉద్యమ స్థాయిలో సాగాల్సి ఉందన్నారు. ఇటీవ సిబిఎస్ఇ స్కూళ్లలో విద్యార్థుల షుగర్ పరిణామాల అంచనాకు షుగర్ బోర్డులు ఏర్పాటు చేయడం దీర్ఘకాలిక ప్రయోజనాల దిశలో కీలకమైన తీపి మలుపు అన్నారు. మోడీ తమ ప్రసంగంలో ప్రత్యేకించి బీహార్‌ను కొనియాడారు. క్రీడలలో బీహారీ యువత గణనీయ విజయాలు సాధిస్తున్నారని , ఇది జాతికి గర్వకారణం అని తెలిపారు.ప్రధాని మోడీ తమ మన్ కీ బాత్‌లో తెలంగాణలోని సంగారెడ్డి ప్రాంత మహిళలు సాధించిన వ్యవసాయిక ప్రగతిని కొనియాడారు. వారు తమ సాగు పనులకు డ్రోన్లు వాడుతున్నారు. డ్రోన్ల వినియోగంలో తగు శిక్షణ పొందారు. సొంత పొలాల్లో డ్రోన్ల ద్వారా పురుగుల మందు ఇతర అవసరాలకు డ్రోన్లను వాడుతున్నారు. తగు రుసుం తీసుకుని ఇతరుల పంట పొలాలకు కూడాడ్రోన్ల ద్వారా పంట పనులు చేస్తున్నారని తనకు సమాచారం అందిందని తెలిపారు. ఈ డ్రోన్ అక్కలు బన ఆత్మస్థయిర్య భారత్‌కు ప్రతీకలు అని, వారిని తాను స్కై వారియర్స్ అని ఆప్యాయ ఆదరణ భావనలతో పిలుస్తున్నానని మనసులో మాట పంచుకున్నారు.మన్ కీ బాత్ 122వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లో ఖచ్చితమైన ఆపరేషన్ నిర్వహించిన భారత సైన్యం శౌర్యానికి మొత్తం దేశం గర్విస్తుందని అన్నారు. నేడు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మొత్తం దేశం ఐక్యంగా ఉంది. "ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ప్రదర్శించిన ధైర్యం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటానికి ఆపరేషన్ సిందూర్ కొత్త విశ్వాసం, ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసింది. అనేక కుటుంబాలు దానిని తమ జీవితాల్లో భాగంగా చేసుకున్నాయి" అని ప్రధాని అన్నారు."ప్రతి భారతీయుడి సంకల్పం.. ఉగ్రవాదాన్ని నిర్మూలించడం. సరిహద్దు వెంబడి ఉన్న ఉగ్రవాద స్థావరాలను మన దళాలు కచ్చితత్వంతో ధ్వంసం చేయడం అసాధారణమైనది. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక లక్ష్యం కాదు.. ఇది మన సంకల్పం, ధైర్యం, పరివర్తన చెందుతున్న భారతదేశానికి ప్రతిబింబం" అని ప్రధానమంత్రి అన్నారు.నేడు దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉందని, ఉగ్రవాదాన్ని అంతం చేయాలని ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత నిర్వహించిన తొలి మన్‌కీ బాత్ మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, నేడు ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే సంకల్పంతో ఉన్నారని స్పష్టం చేశారు%నేడు దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉందని, ఉగ్రవాదాన్ని అంతం చేయాలని ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత నిర్వహించిన తొలి మన్‌కీ బాత్ మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, నేడు ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే సంకల్పంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో మన సైన్యం ప్రదర్శించిన పరాక్రమం యావత్ దేశాన్ని గర్వపడేలా చేసిందని ఆయన అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సింధూర్ కొత్త విశ్వాసం, ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక చర్య కాదు, ఇది మన దృఢ సంకల్పం, ధైర్యం, మారుతున్న భారతదేశం ఇమేజ్‌కి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. మన సైనికులు ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. అది వారి అజేయమైన ధైర్యం, భారతదేశంలో తయారైన ఆయుధాలు, పరికరాలు, సాంకేతికత శక్తి దీనికి కారణం. దానికి స్వావలంబన భారతదేశం అనే దార్శనికత ఉంది. ఈ విజయంలో మన ఇంజనీర్లు, మన సాంకేతిక నిపుణులు, అందరి చెమటోడ్చారని ప్రధాని మోదీ ప్రశంసించారు.ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలపై ఒతటి ప్రభావాన్ని చూపిందంటే, అనేక కుటుంబాలు దానిని తమ జీవితాల్లో ఒక భాగంగా చేసుకున్నాయి. బీహార్‌లోని కతిహార్, ఉత్తరప్రదేశ్‌లోని కుషినగర్, అనేక ఇతర నగరాల్లో ఆ సమయంలో జన్మించిన తమ బిడ్డలకు సింధూరి అని పేరు పెట్టారని ప్రధాని మోదీ గుర్తు చేశారు.మన్ కీ బాత్ కార్యక్రమం అక్టోబర్ 3, 2014న ప్రారంభించారు. ఇది ఫ్రెంచ్, చైనీస్, ఇండోనేషియా, టిబెటన్, బర్మీస్, బలూచి, అరబిక్, పాష్తో, పర్షియన్, దారి, స్వాహిలితో సహా 11 విదేశీ భాషలతో పాటు 22 భారతీయ భాషలు, 29 మాండలికాలలో ప్రసారం అవుతోంది. 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 500 కి పైగా ఆల్ ఇండియా రేడియో స్టేషన్లు ప్రసారం చేస్తున్నాయి.న్యూఢిల్లీ: నాయకులు బహిరంగ ప్రకటనల విషయంలో సంయమనం పాటించాలని, లూజ్ టాక్ వద్దని, ప్రధాని మోదీ హెచ్చరించారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ నాయకుల సమావేశంలో ప్రధాని ఇటీవల తలెత్తిన వివాదాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ఈ హితవు చెప్పారు. ఎన్డీఏ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సుపరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకే ఆపరేషన్ సిందూర్ తర్వాత కాల్పుల విరమణ ప్రారంభమైందని, దీనిలో మూడో దేశం ప్రమేయమే లేదని ప్రధాని పునరుద్ఘాటించారు.కొందరు పార్టీ నాయకులు విచక్షణారహితంగా చేస్తున్న ప్రకటనల పై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. అనవసరమైన ప్రకటనలు, వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, క్రమశిక్షణతో కూడిన కమ్యూనికేషన్ అవసరమని మోదీ స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్, హర్యానాకు చెందిన బీజేపీ నాయకులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వల్ల పార్టీ ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చిందన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ పై బ్రీఫింగ్ సందర్భంగా సాయుధదళాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కల్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే విజయ్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారాన్ని రేపింది. అలాగే హర్యానా ప ముఖ్యమంత్రి జగదేష్ దేవ్డా సాయుధదళాలు ప్రదాని మోదీకి తలవంచాలని సూచించడం రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్డీఏ ముఖ్యమంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్, కుల ప్రాతిపదికన జనగణన, సుపరిపాలన అందించాల్సిన అవసరం వంటి పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలపై తెలంగాణ సర్కారు సీరియస్... విచారణకు ఆదేశం

అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని మిల్లా మాగీ ఆరోపించారు. ఈ ఆరోపణలు ఇంగ్లండ్ మీడియాలో ప్రచురితమవడంతో వివాదం రాజుకుంది. "మేం పోటీల కోసం వచ్చామో, దేనికోసం వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెబుతూనే, నిర్వాహకుల తీరుపై ఆమె అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలిగి స్వదేశానికి వెళ్లిపోయారు.ఈ ఆరోపణలను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. వెంటనే సీనియర్ ఐపీఎస్ అధికారిణి శిఖా గోయల్, మరో ఐపీఎస్ అధికారిణి రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీలతో కూడిన త్రిసభ్య కమిటీని విచారణ నిమిత్తం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇప్పటికే తమ దర్యాప్తును ప్రారంభించింది. పోటీల్లో పాల్గొన్న ఇతర యువతులను కూడా విచారించి, వారి వాంగ్మూలాలను నమోదు చేస్తోంది. అవసరమైతే వీడియో రికార్డింగ్ కూడా చేస్తున్నట్లు సమాచారం. మిల్లా మాగీ ఆరోపణల్లో వాస్తవమెంత? పోటీల సందర్భంగా నిర్వాహకుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? అనే కోణంలో అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కావడంతో, ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఈ విచారణ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. విచారణలో భాగంగా మిస్ వరల్డ్ సంస్థ సీఈఓ జూలియా మోర్లీ, రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌ల నుంచి కూడా వివరాలు సేకరించారు. మిల్లా మాగీ హాజరైనట్లు చెబుతున్న విందు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొన్నారు, ఆ రోజు ఆమెతో సన్నిహితంగా ఉన్నవారు ఎవరు అనే వివరాలను కూడా కమిటీ సేకరిస్తోంది. పూర్తిస్థాయి విచారణ అనంతరం ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుంది.అయితే, మిల్లా మాగీ చేసిన ఆరోపణలను మిస్ వరల్డ్ సంస్థ సీఈఓ జూలియా మోర్లీ తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, అవి నిరాధారమైనవని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ కూడా ఈ ఆరోపణలను తోసిపుచ్చారు.

# తెలంగాణకు బిజెపి ద్రోహం చేస్తోంది: హరీష్ రావు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా.. అనుమతులు లేని ఎపి ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోందని విమర్శించారు. ఎపికి ఒక నీతి.. తెలంగాణకు మరొక నీతి అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యహరిస్తోందని ఆరోపించారు. బిజెపికి తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ ఎందుకు..? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చారు..కానీ కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరు అని అడిగారు. పోలవరంకు 80 వేల కోట్ల, బనకచర్లకు 80 వేల కోట్లు.. అంటే లక్షా 60వేల కోట్లు ఎపి ఇచ్చారని, కానీ ఒక్క శాతం అయినా తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చారా..? అని ప్రశ్నించారు.ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజెపి ఎంపీలు ఉండి ఏం లాభం అని అడిగారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోందని విమర్శించారు. నీరు జీవనాధారం అని, దేశాల మధ్య నీళ్ల కోసం పోరాటాలు జరిగిన చరిత్ర మనకు తెలుసు అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం కూడా నీళ్ల నుంచే పుట్టిందని, అంతటి ప్రాధాన్యం ఉన్న నీళ్లను కాంగ్రెస్ విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి అవసరాలు కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సమైక్య ఆంధ్రలో సీమాంధ్ర నాయకుల వల్ల తెలంగాణకు తీవ్రనష్టం జరిగిందని, స్వరాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల వల్ల తీవ్రనష్టం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల రూపంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు.

ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిన జలదోపిడి కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైందని హరీష్‌రావు ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని చెప్పారు. గోదావరి– బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టమని, 200 టిఎంసిల గోదావరి జలాలు తరలించుకుపోయే కుట్ర జరుగుతోందని చెప్పారు. సముద్రంలో కలిసే నీళ్లు తీసుకుపోతే తప్పేందని మాట్లాడుతున్నారని, నదీ పరివాహక ప్రాంతాల్లోని అన్ని రాష్ట్రాలు ఒప్పుకోవాలని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్‌లో అనుమతి తీసుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గోదావరిపై ప్రాజెక్టులు కడితే ఎందుకు మోకాలు అడ్డుపెట్టారని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు రద్దు చేయాలని, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వవద్దని ఎపి సిఎం చంద్రబాబు కేంద్రానికి ఎందుకు లేఖలు రాశారని ప్రశ్నించారు. పాలమూరు, భక్తరామదాసు, డిండి ప్రాజెక్టులపై చంద్రబాబు కేంద్రం, గ్రీన్‌ట్రైబ్యునల్, సీడబ్ల్యూసీకి లేఖలు రాశారని, హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేసి మోకాలు అడ్డంపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చుకుంటే.. చంద్రబాబు 2018లో కేంద్ర జలవనరులకు లేఖ రాశారని, దిండి, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు ఇవ్వొద్దని చంద్రబాబు లేఖలు రాశారని అన్నారు. పాలమూరు, కాళేశ్వరం పాత ప్రాజెక్టులేనని, ఉమ్మడి ఎపిలో ప్రారంభించినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం కొత్త ప్రాజెక్టు కాదని, ప్రాణహితకు కొనసాగింపేనని కేంద్రం అనుమతులు ఇచ్చిందని అన్నారు.గోదావరి– బనకచర్ల కొత్త ప్రాజెక్టు నిబంధనలు ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తోందని హరీష్‌రావు పేర్కొన్నరు. ఇంత జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రం జుట్టు తన చేతిలో ఉందని ఎపి సిఎం చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. గోదావరి –బనకచర్లకు ఒక్క అనుమతి లేకుండానే ఎపి ముందుకెళ్తోందని, రాత్రికిరాత్రి ప్రాజెక్టుకు రూపకల్పన చేసి టెండర్లు పిలిచి ముందుకెళ్తున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నాపెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడం లేదని సిఎం అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి.. ఎపి నిర్మిస్తున్న గోదావరి బంకచర్లను ఆపాలని, లేకుంటే.. ఢిల్లీలో సిడబ్ల్యూసి కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి.. తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసులు వేయాలని అన్నారు.

## రోళ్లు పగిలే రోహిణి కార్తెలో భారీ వర్షాలు!

హైదరాబాద్: ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది రోహిణి కార్తెలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రోహిణి కార్తె లో రోళ్లు పగులుతాయని నానుడి ఉంది. త్రీవమైన ఎండలకు మారు పేరుగా రోహిణి కార్తెను భావిస్తారు. ప్రతి సంవత్సరం 15 రోజులు పాటు రోహిణి కార్తెలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25వ తేదీతో ప్రారంభమై జూన్ 8వ తేదీతో ముగియనుంది. ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రానికి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ఎండలు లేనట్లేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది వేసవికాలం తన సంప్రదాయాన్ని వదిలేసినట్టు కనిపిస్తుంది. వేసవి కాలంలో అడపాదడపా వర్షాలు కురవడం, రోహిణి కార్తెలో ఎండ వేడికి బదులు చల్లటి వాతావరణమే ఇందుకు నిదర్శనంగా ఉంది. కేరళను(ఈ నెల 24వ తేదీ) ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తాకాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు.ఇటువంటి అకాల వర్షాల కారణంగా భూసారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తే సాధారణం కంటే ముందుగా వర్షాకాలం ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో ముందుగా వర్షాలు పడి సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఖరీఫ్ పంటను సాగు చేసేవారు వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా వారి జాగ్రత్తల్లో వారు ఉండటం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతులకు ఎంత వరకు మేలు చేస్తుందో వేచి చూడాలి.అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతూ మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, దీనికి తోడు అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రంలో వర్షాలు ఊపందుకోనున్నాయి.ప్రస్తుతం మరఠ్వాడ, దాని పరిసర ప్రాంతాలు, ఉత్తర అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఈ ఆవర్తనానికి అనుబంధంగా ఉన్న అల్పపీడనం రానున్న 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు తెలిపారు.ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు (నేటి నుంచి) పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రధానంగా భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పాత భవనాలు, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. అవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని తెలిపారు. దేశంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, గోవా మొత్తం, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు నైరుతి పవనాలు విస్తరించినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వీటితో పాటు పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, మణిపూర్, నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు కూడా రుతుపవనాలు ప్రవేశించాయని పేర్కొన్నారు.

## ఢిల్లీలో కుంభవృష్టి.. రోడ్లు జలమయం

ఢిల్లీ విమానాశ్రయం తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులు తమ విమాన స్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, తాజా సమాచారం కోసం సంబంధిత విమానయాన సంస్థలతో టచ్‌లో ఉండాలని సూచించింది.భారీ వర్షం కారణంగా ఢిల్లీలోని అనేక రోడ్లు, అండర్‌పాస్‌లు జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విమానాశ్రయం వైపు వెళ్లే అండర్‌పాస్‌లో నీరు నిలిచిపోవడంతో పలు వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ఢిల్లీని విమానాశ్రయంతో కలిపే ప్రధాన అండర్‌పాస్ రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా నీటితో నిండిపోయింది. ఫలితంగా, డజన్ల కొద్దీ వాహనాలు నీట మునిగి దెబ్బతిన్నాయి. మింటో రోడ్డు ప్రాంతంలో కుండపోత వర్షానికి ఒక కారు పూర్తిగా నీట మునిగిపోయిన దృశ్యాలను ఏఎన్ఐ వార్తా సంస్థ పంచుకుంది.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా సమాచారం ప్రకారం శనివారం అర్ధరాత్రి 2 గంటలకు సఫ్దర్‌జంగ్ (విమానాశ్రయం) వద్ద గరిష్ఠంగా గంటకు 82 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఆ తర్వాత ప్రగతి మైదాన్‌లో గంటకు 76 కిలోమీటర్ల వేగంతో గాలులు నమోదయ్యాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం (ఉత్తర ఢిల్లీ) వద్ద అత్యల్పంగా గంటకు 37 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నాటికి సఫ్దర్‌జంగ్‌లో 81 మిల్లీమీటర్లు, పాలంలో 68 మి.మీ, పూసాలో 71 మి.మీ, మయూర్ విహార్‌లో 48 మి.మీ వర్షపాతం నమోదైంది. నగరంలోని అనేక ఇతర ప్రాంతాల్లో 5 నుంచి 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.ఢిల్లీ, దాని పరిసర రాష్ట్రాల్లో ధూళి తుఫాను, ఆ తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని, గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ శనివారమే అంచనా వేసింది. వాతావరణ శాఖ అంచనాలకు అనుగుణంగానే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆకస్మిక వర్షం ఒకవైపు వేడి నుంచి ఉపశమనం కలిగించినా, మరోవైపు ప్రజలకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టింది.

## అమెరికాకు బంగ్లాను అమ్మేస్తున్నారు

## యూనస్ పై మాజీ ప్రధానిల

## షేక్ హసీనా విమర్శ



న్యూఢిల్లీ: మహమ్మద్ యూసన్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీ ని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు.విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు.డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలుఅప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూఅనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

## భారత్ చాలా తెలివిగా దాడి

## చేసింది..'ఆపరేషన్ సిందూర్'పై

## శశి థరూర్ ప్రశంసలు

న్యూయార్క్: 'ఆపరేషన్ సిందూర్'పై కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ జరిపిన దాడులను ఆయన కొనియాడారు. ఉగ్రవాదులపై చాలా గట్టిగా, తెలివిగా భారత ఆర్మీ దాడి చేసిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్.. ప్రపంచ ఉగ్రవాద వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఐదు దేశాలకు అఖిలపక్ష బృందాన్నా కేంద్ర ప్రభుత్వం పంపించిన సంగతి తెలిసిందే.

## వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసన




సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ముఫ్తీ సర్దార్ రెహమాని ఖాస్మీ డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద భారీ మానవహారం చేపట్టి నిరసన తెలిపారు.
వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ సర్దార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాల రాస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా కేంద్రం వక్ఫ్ ఎమెండ్మెంట్ బిల్లును ఆమోదించిందని అన్నారు. వక్ఫ్ బిల్లు సవరణ బిల్లు రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు అఫ్సర్, సిరాజ్ ఖాద్రి, ఆరిఫ్, మహమ్మద్ రోహిత్, షానవాజ్, సలీం, తదితరులున్నారు .

## నగునూరు గ్రామంలో హమాలీలకు దుస్తుల పంపిణీ



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : కరీంనగర్ మండలం నగునూరు గ్రామంలో హమాలీలకు డ్రెస్‌లు పంపిణీ చేశారు. అదివారం నగునూరులో కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పని చేస్తున్న హమాలీలకు సొసైటీ డైరెక్టర్ సాయిల మహేందర్ హమాలీలకు డ్రెస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొనారు

## పెద్దపల్లి జిల్లాలో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత



సత్యమేవ జయతే – మంథానిమంథని: అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ పంచాయతీ శివారులో గల ఓ గదిలో అక్రమంగా నిలువ ఉంచారనే సమాచారం మేరకు సివిల్ సప్లయ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి సుమారు 61బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ప్రజలకు ఉచితంగా అందిస్తున్నపీడీఎస్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారని, అక్రమార్కులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## లక్ష్యంతోనే విజయం సాధ్యం.. జేటీసీ చంద్రశేఖర్ గౌడ్



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్: ప్రతీ విద్యార్థి లక్ష్యం తో పని చేస్తే ఎలాంటి విజయాన్నైనా సాధించవచ్చు అని జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో రైడ్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత తరగతుల ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిస్థితుల కారణాలకు తలోగ్గకుండా కష్ట పడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. పేద విద్యార్థులను ఆదుకునే దిశగా రైడ్స్ కమిటీ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. రైడ్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతులకు సహకరించిన ప్రతీ ఒక్కరిని అభినందించారు. భవిషత్ లో విద్యార్థులను ఆదుకునే దిశగా రైడ్స్ కమిటీతో పాటు మామిండ్ల ట్రస్ట్ కూడా సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి, రైడ్స్ కమిటీ అధ్యక్షులు కృష్ణ, వెంకటేశ్వర్ రావు దేశాయ్, ఇందూర్ సంస్థల అధిపతి కిషోర్, మాజీ సర్పంచ్ శేఖర్, రుద్రూర్, వర్ని %ఎవశీ% శ్రీనివాస్, సాయన్న, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యరాని, పద్మజ, నాయకులు పత్తి రాము, బచ్చు రాములుశేట్, రాంరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైడ్స్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని కోరారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. ఎన్నడు లేని విధంగా ఈ రబీ సీజన్లో వరి ధాన్యం అధిక మొత్తంలో ఉత్పత్తి అయ్యిందని, 2023 సంవత్సరంలో రబీలో 36 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, 2025 సంవత్సరంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ముక్తార్, కాంగ్రెస్ నాయకులు ఓలాత్రి నారాయణరెడ్డి, ముత్యం రెడ్డి, కండెల భోజన్న, నక్క రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం హత్యలు, ఆపరేషన్ కగార్ పై పూర్తి స్థాయిలో విచారణ జరపాలి



సత్యమేవ జయతే – గోదావరిఖని గోదావరిఖని: పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, ఆపరేషన్ సింధూర్ లో దాగి ఉన్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల ఎన్ కౌంటర్ హత్యలపై సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్ లోయలో ఉగ్ర దాడి జరిగిందని , దాడి చేసిన వారిని ఇప్పటికి వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పట్టుకోలేదని, ఆపరేషన్ సింధూర్ లో యుద్ధం అర్ధాంతరంగా ముగింపును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంలో అంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాద అధినేతకు అధికారం ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. ప్రపంచంలో అతి పెద్ద దేశమైన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పార్లమెంటులో కానీ, దేశములోని విపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి కానీ, చర్చించకుండా నేరుగా యుద్ధ విరమణ ప్రకటన ట్రంపు చేయడం, నరేంద్ర మోడీ మౌనవ్రతం పాటించడం పరిశీలిస్తే, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందని ఆయన అన్నారు.

ఐఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్ట వద్ద ఏకపక్ష దాడులు చేసి, ఆదివాసులను, మావోయిస్టులను చంపుతున్నారని ఆయన ఆరోపించారు. అడవిలో ఉన్న ఖనిజ, ప్రకృతి సంపదను కార్పొరేట్ అధిపతులకు అప్పజెప్పె రహస్య ఒప్పందంలో భాగంగా ఆదివాసులను భయభ్రాంతులకు మోడీ సర్కార్ గురి చేస్తుందని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాలు నల్ల డబ్బు వెలికి తీసి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జామా, ప్రతి ఏటా రెండు కోట్ల కొలువులు, ఉపాధి భద్రత, రైతుల ఆదాయం రెట్టింపు, భేటీ పడావో బచావో , ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ,సుస్థిర పాలన లాంటి హామీలను అమలు చేయకుండా, ప్రజలు ప్రశ్నిస్తారని, ప్రజల ఆలోచనను వక్ర మార్గం పట్టించే కుట్ర చేస్తున్నారని అన్నారు.
ఈ సదస్సుకు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఏ వెంకన్న, చిలుక శంకర్, ఈ రామకృష్ణ , ఐ రాజేశం, మెరుగు చంద్రయ్య, రైతు సంఘం నాయకులు మునిమడుగుల మల్లయ్య, జీ మల్లేశం, డి బుచ్చమ్మ, కొల్లూరి మల్లేష్, బీ బుచ్చయ్య, ఎం దుర్గయ్య,పుట్ట స్వామి,ఎడ్ల రవికుమార్, బి కొమరయ్య, చింతల శేఖర్ ఎస్ ప్రసాద్ బండ పద్మ, పి లక్ష్మి, విజయలక్ష్మి తదితరుల తో పాటు 200 మంది పాల్గొన్నారు.

## సభ్యుల పరస్పర సహకారంతో ఆర్థికాభివృద్ధి : పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు నరాల తిరుపతిరెడ్డి





సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : సభ్యుల పరస్పర సహకారంతోనే ఆర్థికాభివృద్ధి సాధిస్తామని ముల్కనూరు పురుషుల పొదుపు సమితి–2 అధ్యక్షులు నరాల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం ముల్కనూరులోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో ముల్కనూరు పురుషుల పొదుపు సంఘం–4 ఆరవ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బొజ్జపురి మురళీకృష్ణ సభ్యులకు వార్షిక నివేదికను చదివి వినిపించారు.
అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సమితి–2 అధ్యక్షులు నరాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పొదుపులపై వచ్చే ఆదాయాన్ని వృథా ఖర్చులకు వెచ్చించకుండా మరింత పొదుపు చేసుకుంటే కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు. సభ్యులు ప్రతి రూపాయిని పొదుపు చేసుకుంటేనే భవిష్యత్తు కాలంలో వినియోగించుకోవచ్చని వివరించారు. సంఘంలో రూ. కోటి 9లక్షల 48వేలు నిధులు ఉండగా ఈ ఏడాది బోనస్ రూపేణ రూ. 6 లక్షల 80వేలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.
సభ్యుల దహన ఖర్చులు రూ. 3, 500 నుంచి 4500 కు పెంచుతున్నట్లు సభలో తీర్మానం చేశారు. సంఘంలో మొత్తం 12 డైరెక్టర్ స్థానాలుండగా నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ స్థానాల్లో పోటీచేసిన మురళీకృష్ణ, పుల్ల రాంకుమార్, వంగ సదానందం, గొల్లెన కుమారస్వామి డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షుని ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.
అధ్యక్షులుగా ఏడవసారి బొజ్జపురి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా గుడి కందుల కిషోర్ ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు ఎల్తూరి ప్రభాకర్, కొండా వెంకటేశ్వర్లు, అప్పని బిక్షపతి, సాదిక్ పాషా, రాపెల్లి సదానందం, పుల్ల రాం కుమార్, గొల్లెన కుమార స్వామి, పంగరెక్క విజయ్ గాంధీ, వంగ సదానందం, గొల్లపల్లి శేఖర్, సంఘ గణకులు రాపెల్లి రాజు, మంగ లక్ష్మణ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేదలకు తీవ్ర అన్యాయం




సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం అర్భాటంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,600 మంది నిరుపేదలు ధరఖాస్తు చేసుకుంటే కేవలం 60 మందిని మాత్రమే ఎంపిక చేసి కాంగ్రెస్ నాయకులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు రాని లబ్ధిదారుల జాబితాను, దరఖాస్తుల తిరస్కరణకు కారణమైన అంశాలను గ్రామాలవారీగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించాలని డిమాండ్ చేశారు.
ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను తుంగల్లోకి తొక్కిన ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టేందుకే ఇందిరమ్మ ఇండ్లు అంటూ కొత్త నాటాకానికి తెరలేపిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కార్..సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆఖరి స్థానానికి దిగజారిపోయిందని విమర్శించారు. పూర్తి స్థాయిలో రైతుభరోసా, రుణమాఫీ చేయకుండా అన్నదాతలను కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.
మహిళలకు రూ.2,500, యువతులకు స్కూటీలు, కల్యాణలక్ష్మీ పథకంలో తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం..పోటీల నిర్వాహకులు చేసిన పనులలో విసుగు చెందిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ పోటీలను అర్ధాతరంగా వైదొలిగి, ఆమె చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికపై తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు కడారి రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు రామచంద్రయ్య, ఇర్షాద్, వెంకటేశ్, నాగార్జున, మహేశ్, కృష్ణ, భాస్కర్, మహేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ నిర్మాణాలు.. అయినా పట్టించుకోని అధికారులు



సత్యమేవ జయతే - పోచారం పోచారం : పోచారం మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. కింది స్థాయి సిబ్బంది చేతివాటం, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అక్రమ నిర్మాణదారులు స్పీడు పెంచారు.

కొంత మంది నిర్మాణ దారులు మున్సిపాలిటీ నుంచి భవణాల నిర్మాణం కోసం జీ ప్లస్2 పర్మిషన్ తీసుకొని ఐదు నుంచి ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు జరుపుతున్నారు.
మరికొంత మంది నిర్మాణ దారులు అప్పట్లో ఉన్న ప్రజా ప్రతినిధుల కనుసన్నుల్లో ఉండి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలను చేపడుతున్నారు. దీంతో మున్సిపాలిటీకి చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్ధమవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.
మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫోసెస్ ప్రాంతంలో, అన్నోజిగూడ, చౌదరిగూడ, నారపల్లి, పోచారం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్ వెంకటాపురం, కాచివానిసింగారం, జోడిమెట్ల, వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఈ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్‌లో మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీకి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉన్నా అధికారులు ఎందుకు ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పోచారం మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు



సత్యమేవ జయతే - పోచారం పోచారం : పోచారం మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. కింది స్థాయి సిబ్బంది చేతివాటం, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అక్రమ నిర్మాణదారులు స్పీడు పెంచారు.

కొంత మంది నిర్మాణ దారులు మున్సిపాలిటీ నుంచి భవణాల నిర్మాణం కోసం జీ ప్లస్2 పర్మిషన్ తీసుకొని ఐదు నుంచి ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు జరుపుతున్నారు.
మరికొంత మంది నిర్మాణ దారులు అప్పట్లో ఉన్న ప్రజా ప్రతినిధుల కనుసన్నుల్లో ఉండి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలను చేపడుతున్నారు. దీంతో మున్సిపాలిటీకి చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్ధమవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.
మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫోసెస్ ప్రాంతంలో, అన్నోజిగూడ, చౌదరిగూడ, నారపల్లి, పోచారం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్ వెంకటాపురం, కాచివానిసింగారం, జోడిమెట్ల, వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఈ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్‌లో మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీకి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉన్నా అధికారులు ఎందుకు ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పోచారం మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన, ఉచిత న్యాయ సహాయ శిబిరం



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చెన్‌పల్లి తండాలో మే 24 , 25 తేదీలలో భూభారతి చట్టంపై అవగాహన, ఉచిత న్యాయ సహాయ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైకోర్టు న్యాయవాది, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ తన సహచర హైకోర్టు న్యాయవాదుల సహకారంతో ఏర్పాటు చేశారు.
భూ భారతి చట్టం, రిజిస్ట్రేషన్, భూమి హక్కులు, కుటుంబ, సివిల్, క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పొడ్చన్ పల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 1168, కొత్తపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 342లలో దాదాపు వందకుపైగా పేద గిరిజన రైతులు పాత పాసుపుస్తకాలను కలిగి ఉండి భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ, వారికి కొత్త పాసుపుస్తకాలు ఇవ్వకపోవడంతో వారు రైతు భరోసా, రైతు బీమా వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను లబ్ది పొందడంలో అనర్హులుగా పరిగణించబడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తపరిచారు.
కొంతమంది బాధితుల సమస్యలను న్యాయవాదులు ప్రో బోనో (ఉచితం)గా స్వీకరించి, వారికి న్యాయపరంగా సహాయం అందిస్తూ పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరిగితే, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెరిగి, న్యాయస్థానాలను ఆశ్రయించగల ధైర్యం కలుగుతుందని తెలిపారు. ఈ సహాయ శిబిరంలో తెలంగాణ హైకోర్టుకు చెందిన యువ న్యాయవాదులు నల్లపు మణిదీప్, వి.చంద్రకుమార్, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..






సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి: ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జిల్లా లో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రొల్ల మహేష్ డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా లో ఉన్న ప్రవేట్ పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మరికొన్ని ప్రైవేట్ పాఠశాలలు బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకుండా వాటికి ఎలా పర్మిషన్ ఇచ్చారు. ఈ మధ్యకాలంలో వచ్చిన స్కూల్స్ కి పర్మిషన్స్ కొన్ని స్కూల్స్ కి పూర్తిగా రాలేకున్న ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటూ విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న పరిస్థితి ఉంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై జిల్లా విద్యాధికారి తక్షణమే చొరవ తీసుకొని ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న స్కూల్స్ ను తక్షణమే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేని ఎడల పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు,బబ్లు , శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ - శ్రీశైలం హైవేపై జింక మృతి



సత్యమేవ జయతే - కందుకూరుకందుకూరు : రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్ర జంతువు జింక మృతి చెందింది. హైదరాబాద్ %-% శ్రీశైలం రహదారిపై మండల పరిధిలోని రాచులూరు గేటు సమీపంలో గల పెద్దమ్మ గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో జింక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన జింక రోడ్డుపై పడి ఉండడంతో సమాచారం అందుకున్న గుమ్మడవెల్లి ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం రాచులూరు పశువైద్యాధికారి షాహిన్ షేక్‌కు సమాచారం అందజేసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ఆయన మృతి చెందినది మగ జింకగా నిర్ధారణ చేసి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారు. అనంతరం ఫారెస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, గుమ్మడవెల్లి ఫారెస్ట్ భూమిలో పూడ్చిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారుల వెంట వెళ్లే వాహనాలు ఫారెస్ట్ ఉన్నచోట నిదానంగా వెళ్లాలని సూచించారు. ప్రమాదం జరిగిన చోట సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని పరిశీలించి వాహనాన్ని గుర్తిస్తామని ఆయన పేర్కొన్నారు

## కొచ్చెరు మైసమ్మ ఆలయానికి బంగారు గాజుల వితరణ



సత్యమేవ జయతే - కామారెడ్డి కామారెడ్డి : నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామ శివారులో గల కొచ్చర్ మైసమ్మ ఆలయానికి ఆదివారం బోధన్ పట్టణానికి చెందిన చింతామణి సప్తగిరి 11 గ్రాముల బంగారు రెండు గాజులను ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు గడ్డం సాయిలు, చింతామణి సప్తగిరి, చింతామణి హైమావతి, కూతురు ఈప్సిత, కుమారులు ఆదవ్, రుద్రాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలకు భక్తుల తాకిడీ.. కాళేశ్వరం నుంచి సిరోంచ బ్రిడ్జివరకు ట్రాఫిక్ జామ్



సత్యమేవ జయతే - జయశంకర్ భూపాలపల్లిజయశంకర్ భూపాలపల్లి : కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలకు భక్తుల రద్దీ కొనసాగుతున్నది. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. సెలవు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుష్కర స్నానం ఆచరించి, దైవదర్శనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నుంచి సిరోంచ బ్రిడ్జి వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు వన్ వే ఏర్పాటు చేసినా ట్రాఫిక్ జామ్ అయింది.
బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులు సరిపోకపోవడంతో భక్తులు కాలినడకన వెళ్లి స్నానాలు ఆచరించారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆదివారం సరస్వతీ పుష్కరాలకు హాజరుకానున్నారు.

## కలెక్టర్ హామీతో కాంట్రాక్టు కార్మికుల సమ్మె విరమణ



సత్యమేవ జయతే - నాగర్‌కర్నూల్‌నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులు సమ్మెను విరమించారు . నెలరోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆదివారం నుంచి సమ్మెను విరమించినట్లు సీఐటీయూ నాయకులు శ్రీనివాసులు తెలిపారు. గత నాలుగురోజుల నుంచి కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమకు ఆరు నెలలుగా వేతనాలు వెంటనే చెల్లించడం లేదని ఆరోపిస్తూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.
విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ కార్మికులను పిలిచి వారితో మాట్లాడి స్పష్టమైన హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారని తెలిపారు. పనిచేస్తేనే పూట గడిచే పరిస్థితిలో ఉన్న కార్మికులకు అధికారుల సతాయింపు సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజ్వాన్, నాగమణి, ఎల్లమ్మ, శ్రీదేవి, అలివేల రేణుక, నాగయ్య, వెంకటేష్, వాసన కర్రెన్న, తదితరులు పాల్గొన్నారు.

## అరులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ



సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ మహబూబ్ నగర్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ అన్నారు. ఆదివారం బిజినాపల్లి మండలం వెలుగొండ గ్రామంలో దాసరి నాగభూషణం కమిటీ హాల్లో సీపీఐ గ్రామ శాఖ మహాసభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శాఖ మహాసభలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో అరుణ పతాకాలు ఎగురవేయాలని ఆయన కోరారు.
కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు పూర్తిగా ఇవ్వాలని, రైతుబంధును అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యానికి నష్టపరిహారం కట్టించి ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి కృష్ణాజి, భూపేష్, కృష్ణారెడ్డి, గంగాధర్, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## గుండాల పీఏసీఎస్ పాలకవర్గానికి డీసీఓ నోటీసులు



సత్యమేవ జయతే - యాదాద్రి భువనగిరియాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ జి.మురళీరమణ గుండాల పీఏసీఎస్ పాలకవర్గానికి శుక్రవారం నోటీసులు జారీ చేశారు. పీఏసీఎస్ పరిధిలో సుద్దాల గ్రామంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణంపై వచ్చిన అభియోగాల విషయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు 11 మంది డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చారు. సుద్దాల గ్రామంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణంలో సహకారం చట్టం-1964లోని సెక్షన్ 21(ఎ)(డి) రూల్ 24(1)(సి) నియమ నిబంధలను పాటించలేదని డీసీఓ నోటీసులో పేర్కొన్నారు. సుద్దాల గ్రామంలో నిర్మించే పెట్రోల్ బంక్ నిర్మాణం, సివిల్ వర్క్‌ను సహకార చట్టానికి విరుద్ధంగా పాలకవర్గం 2023 డిసెంబర్ 27న పాలకవర్గ సభ్యుడైన ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డికి లక్షల విలువజేసే కాంట్రాక్టును కట్టబెడుతూ తీర్మానం చేశారు.

సహకార చట్టం ప్రకారం పాలకవర్గ సభ్యులు సంఘం ద్వారా నిర్వహించే ఎటువంటి లావాదేవీల్లో ఒప్పందం చేసుకోకూడదని, స్వయంగా పనులను చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఉల్లంఘించి తీర్మానం చేసినట్లు నోటీసులో పొందుపర్చారు. మోత్కూర్ సహకార సంఘ ఇన్‌సెక్టర్, ఫీల్డ్ అధికారి విచారణ జరిపి గుండాల పీఏసీఎస్ రికార్డులను పరిశీలించగా నిబంధల ఉల్లంఘన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ కావడంతో పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ లింగాల భిక్షం, పర్సన్ ఇన్‌చార్జి సభ్యులు పురుగుల యాదలక్ష్మి, మందడి రామకృష్ణారెడ్డి, జంపాల కొమురయ్య, పొన్నగాని అంజయ్య, బండారి శ్రీనివాస్, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, చాడ పెంటమ్మ, సంగి పెద్ద బాలకొమురయ్య, అంగిడి బక్కయ్య, సింగారం ఉప్పలయ్య, గోల్కొండ సువర్ణ, పాలడుగు చిన్న అయిలయ్యకు నోటీసులు అందజేశారు.

నోటీసులను సభ్యులకు అందించి వారి సంజాయిషీని మూడు రోజుల వ్యవధిలో డీసీఓ కార్యాలయానికి పంపించేలా చర్యలు తీసుకోవాలని డీసీఓ మురళీరమణ గుండాల పీఏసీఎస్ సీఈఓ నాగయ్యను ఆదేశించారు. దాంతో శనివారం పలువురు డైరెక్టర్లు తమ వివరణ లేఖలను డీసీఓ కార్యాలయంలో అందజేశారు. పలువురు డైరెక్టర్లు వారి వివరణ లేఖలో సంఘం సభ్యుడిగా ఉంటూ కాంట్రాక్టు పనులు నేరుగా చేయవద్దన్న విషయం తమకు తెలియదని, సీఈఓ నాగయ్య తమకు నియమ నిబంధనలు చెప్పకుండానే తీర్మానం చేయించారని డీసీఓకు రాతపూర్వకంగా సంజాయిషీ ఇచ్చారు.

## మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



సత్యమేవ జయతే - కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ : మత్స్య సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి నిరంతరం ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ఇవాళ 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డలోని ఎఫ్‌సీఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జీడిమెట్ల శాఖ 5వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చెరువులకు జీవం పోస్తూ మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికాభివృద్ధిని అందించి, మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేసిన గొప్ప నాయకుడు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఫిషరీస్ కో- ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ సుకీర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల శాఖ అధ్యక్షుడు చిలుకూరి కృష్ణ, ఉపాధ్యక్షురాలు చిలుకూరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మద్దూరి వీరేష్, డైరెక్టర్లు తాళ్ల వెంకటేష్, మన్నెశంకర్, అరికల లక్ష్మణ్, మద్దూరి సత్తెమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ప్రతినెలా పింఛన్ ఇవ్వాలి : సీపీఐ నాయకులు




సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కళాకారులు ముఖ్యపాత్ర పోషించారు. రాష్ట్రంలో వృత్తి కళాకారులకు గుర్తింపు లేక జీవనాధారం కష్టంగా మారందని, ప్రభుత్వం వారికి నెలనెలా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డీ వేణుగోపాలాచారి అధ్యక్షతన ఐపీటీఏ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్2లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.

సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు ఆందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్, హరిసింగ్‌నాయక్ ఐపీటీఏ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం నింపేలా కళారూపాలు తయారు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సైదులు, రాము, శేఖర్, భాస్కర్, సరస్వతి, విజయ్, అడివయ్య, సావిత్రి, శైలజ, మహేశ్, పరశురాములు, రమేశ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# మిస్ ఇంగ్లండ్‌తో మిస్‌బిహేవ్.. తెలంగాణ పరువును మంటగలిపిన కాంగ్రెస్ సర్కార్: మాజీమంత్రి సబిత

**మాజీమంత్రి సబిత**

**సత్యమేవ జయతే - హైదరాబాద్**

హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువును, భారతదేశ ప్రతిష్టను మంటగలిపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. హైదరాబాదులో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలపై.. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన వ్యాఖ్యలు చేశారని తెలిపారు. మధ్య వయసు ఉన్న పురుషులను ఆనందపెట్టాలని తమపై ఒత్తిడి తీసుకువచ్చారని, తమను వేశ్య లాగా చూశారంటూ ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ పోటీల నుంచి మధ్యలోనే తప్పుకుని స్వదేశానికి వెళ్లిపోయారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ పోటీల్లో ఇలాంటి ఘటనలు జరగడం.. అది కూడా మన రాష్ట్రంలో జరిగినప్పుడే తెరపైకి రావడం ప్రభుత్వ తీరుపై, నిర్వాహకుల తీరుపై అనేక అనుమానాలను



కలిగిస్తున్నదని చెప్పారు.

చాలా గ్రాండ్‌గా ఈ వేడుకలు నిర్వహిస్తామని, పోటీదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని, ఈ పోటీలతో పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉద్యోగాలు వస్తాయంటూ ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు.. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నిర్వాహకులపై చేసిన ఆరోపణ కాదని, మన రాష్ట్ర రాజధానిలో పోటీలు జరుగుతున్నాయి కాబట్టి ఇది మన రాష్ట్ర ప్రతిష్టకు, మన దేశ పరువు, ప్రతిష్టలకు సంబంధించిన విషయమన్నారు. దీనిపై వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ దేశాల నుంచి వచ్చిన యువతులను వేధించింది ఎవరు, ఆ వేధింపులకు కారణమైంది ఎవరు?, ఆ వ్యక్తులు ఎవరు అనే విషయాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై వెంటనే రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించి విచారణ చేపట్టాలన్నారు. అలాగే జాతీయ మహిళా కమిషన్ కూడా ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర, దేశ పరువు ప్రతిష్టలను కాపాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రపంచ దేశాల నుంచి పోటీల కోసం వచ్చిన యువతులతో అసభ్యంగా ప్రవర్తించిన వారు, వారితో అసభ్యకరమైన పనులు చేయించాలని ప్రయత్నించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు.

# మళ్లీ రోడ్లపై ప్రత్యక్షమైన డస్ట్‌బిన్‌లు.. పెరుగుతున్న పారిశుద్ధ్య సమస్య

**.. అధికారిక కార్యక్రమాల్లో కేటీఆర్ ఫోటో**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్: బస్తీ ప్రధాన కూడళ్లలో మళ్లీ డస్ట్‌బిన్‌లు ప్రత్యక్షమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడళ్లలోని చెత్తకుప్పలు, డస్ట్ బిన్‌లను తొలగించి డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా మారిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కూడళ్లలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఇష్టమొచ్చినట్లుగా చెత్త పడేసి వెళ్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోతుంది.

గతంలో హైదరాబాద్ మహానగరాన్ని డస్ట్ బిన్ ఫ్రీ సిటీగా చేయడానికి జీహెచ్ఎంసీ అధికారులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి చెత్తనే సేకరించారు.




అనంతరం కూడళ్లలో డంపింగ్ పాయింట్లను తీసేశారు. డస్ట్ బిన్లను తొలగించి అయా ప్రాంతాలను శుభ్రం చేసి, ఆ ప్రాంతాల్లో ముగ్గులు వేసి, చెత్త రహిత ప్రాంతాలుగా మైక్‌ల్లో ప్రచారం చేసి బస్తీలు, కాలనీలను చెత్త రహిత కాలనీలుగా

**పెట్టాల్సిందే**

తీర్చిదిద్దారు. ఇటీవల జీహెచ్ఎంసీ మళ్లీ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం వల్ల పారిశుద్ధ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంతవరకు చెత్త రహిత ప్రాంతాలుగా ఉన్న బస్తీలో మళ్లీ పారిశుధ్య సమస్య కనిపిస్తుంది. డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇష్టం వచ్చినట్లు చెత్తబడిచేస్తున్నారు. ఆటోరిక్షాలు, రిక్షాలకు వేయాల్సిన చెత్త డస్ట్ బిన్లలో పడవేస్తున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ డస్ట్ బిన్ల కొనుగోలు చేసి పలుబస్తీలో ఏర్పాటు చేసింది. దీనివల్ల పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయి.

## తెలంగాణ రన్నర్స్ టీ షర్ట్ ను ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్

కుమార్. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 8 న నెక్లెస్ రోడ్ లో జరిగే తెలంగాణ రన్ -2025 కు సంబంధించిన టీ షర్ట్ %ఄ% మెడల్ ను మరియు వెబ్సైట్ ను ఆదివారం బేగంపేట టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొన్నారు.తెలంగాణ రన్నర్స్ టీ షర్ట్ ను ఆవిష్కరించిన స్పీకర్




గడ్డం ప్రసాద్ కుమార్. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 8 న నెక్లెస్ రోడ్ లో జరిగే తెలంగాణ రన్ -2025 కు సంబంధించిన టీ షర్ట్ %ఄ% మెడల్ ను మరియు వెబ్సైట్ ను ఆదివారం బేగంపేట టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీ.ఎం.ఆర్.ఎఫ్

### ఐదులక్షల ఆరువేల ఐదు వందల రూపాయల 5,06,500=00 చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్
నర్సాపూర్ నియోజకవర్గం మే 25,ఆదివారం :
(1)నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన పాట్లోత్ మోహన్ కి ₹19,500/బిపంతొమ్మిది వేల ఐదు వందల రూపాయల చెక్కును..
(2)నర్సాపూర్ మండలం అవంచ గ్రామానికి చెందిన చిగురు నవీన్ కి ₹54000/బియాభై నాలుగు వేల రూపాయల చెక్కును
(3)నర్సాపూర్ పట్టణ శ్రీరామ్ నగర్ కి చెందిన మొహమ్మద్ రఫీ కి ₹33,000/బిముప్పై మూడు వేల రూపాయల చెక్కును..
(4)నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామానికి చెందిన బుర్ర లక్ష్మికి ₹60,000/బి అరవై వేల రూపాయల చెక్కును
(5)నర్సాపూర్ నత్నాయిపల్లి గ్రామానికి చెందిన కేశన్న గారి రాము కి ₹25,000/బిఇరవై ఐదు వేల రూపాయల చెక్కును



(6)నర్సాపూర్ మండలం కాగజి మద్దూరు గ్రామానికి చెందిన తలారి బుచ్చమ్మ కి ₹28,500/బిఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కును..
(7) చిలప్ చేడ్ మండలం ఫైజాబాద్ గ్రామానికి చెందిన మేఘావత్ బాబు కి ₹60,000/బిఅరవై వేల రూపాయల చెక్కును..
(8) చిలప్ చేడ్ కి చెందిన ఎర్రోళ్ల వైష్ణవి కి ₹26000/బిఇరవై ఆరు వేల రూపాయల చెక్కును..
(9)కౌడిపల్లి మండలం మొహమ్మద్ నగర్ కి చెందిన శోభా రమావత్ కి ₹17500/బిపదిహేడు వేల ఐదు వందల రూపాయల చెక్కును..
(10)కౌడిపల్లి కి చెందిన కే.నాగలక్ష్మి కి ₹18000/బిపద్దెనిమిది వేల రూపాయల చెక్కును..
(11) కుల్చారం మండలం ఎనగండ్ల గ్రామానికి చెందిన కే.రజిత కి ₹16500/బిపదహారు వేల ఐదు వందల రూపాయల చెక్కును..
(12) కుల్చారం కి చెందిన జీ.సరితకు ₹11000/బిపదకొండు వేల రూపాయల చెక్కును..
(13) కుల్చారం మండలం వరిగొంతం గ్రామానికి చెందిన పుట్లగల్ల నర్సింలు కు ₹84,000/బిఎనభై నాలుగు వేల రూపాయల చెక్కును..
(14) కుల్చారం మండలం చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన వెంకటా పురం సరిత కి ₹10,000/బిపదివేల రూపాయల చెక్కును ...
(15) కుల్చారం కి చెందిన నిరోళ్లాజు కి ₹24,000/బిఇరవై నాలుగు వేల రూపాయల చెక్కును..
(16)కౌడిపల్లి కి చెందిన నేనావత్ గోప్యా కి ₹20,500/బిఇరవై వేల ఐదు వందల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి ఆదివారం అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలు జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి,సత్యం గౌడ్, సంతోష్ మేఘమాల,భోగ శేఖర్,రాజా రమణాగౌడ్, అరిగే రమేష్,సంతోష్ రావు, సిలివేరు వీరేశం, రవితేజా రెడ్డి, సద్దాం,సమీర్,సాకేత్,తదితరులు పాల్గొన్నారు...

## ప్రారంభానికి నోచుకోనిడబల్ బెడ్ రూమ్స్

**- పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి లేకుంటే ఆక్రమిస్తాం**

**- గత ప్రభుత్వం పేదలకు ఇవ్వలేదు ఈ ప్రభుత్వమైనా పేదలకు ఇస్తాదో లేదా లేకుంటే పోరాటమే**

**- సిపిఎం పార్టీ సంగారెడ్డి కమిటీ ఆధ్వర్యంలో దాసు గడ్డ తాండలో పర్యటన**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు డిమాండ్**

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి: సంగారెడ్డి మండల కేంద్రమైన దాసుగడ్డ గ్రామ పంచాయతీలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు కట్టి నిజమైన పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో దాసు గడ్డ గ్రామపంచాయతీలో ఉన్న డబల్ బెడ్ రూమ్ లోని పర్యటించడం



జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూములు కట్టి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు పేదలకు ఉండడానికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలని పట్టించుకోలేదని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా డబల్ బెడ్ రూములు నిజమైన పేదలకు ఇవ్వకపోవడం ఏంటని అన్నారు డబల్ బెడ్ రూమ్ లు కట్టి ప్రారంభానికి నోచుకోని పరిస్థితి ఈ జిల్లాలో ఏర్పడదని ఆయన అన్నారు ఇందిరమ్మ ఇండ్లు తర్వాత కానీ డబల్ బెడ్ రూములు ఇండ్లను నిజమైన పేదలకు పంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు డబల్ బెడ్ రూమ్ లలో అనేక సమస్యలు ఉన్న స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు ఇవ్వాలని ఆయన అన్నారు లేనిపక్షంలో మేమే ఆక్రమిస్తామని అన్నారు.

- పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి లేకుంటే ఆక్రమిస్తాం

సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి లేకుంటే మేమే ఆక్రమిస్తామని ఆయన అన్నారు ఇప్పటికే ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి డబల్ బెడ్ రూంలో కట్టికి వృధాగా ఉన్న ఇండ్లను పేదలకు ఇవ్వాలని ఆయన అన్నారు పేరు గొప్ప ఊరు దిబ్బలా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది తప్ప పేదలకు ఇప్పటివరకు డబుల్ బెడ్రూంలో ఇవ్వకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్ రూమ్లో ఎక్కడైతే కట్టి వృధాగా ఉన్నాయో వాటిని నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో డబల్ బెడ్ రూమ్ లని ఆక్రమిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు బి. శ్రీనివాస్ సిపిఎం నాయకులు శేఖర్, నర్సింలు దత్తు, శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

# 4వ ఆర్థిక శక్తిగా భారత్



న్యూఢిల్లీ: భారతదేశం ఇప్పుడు 4వ అతి పెద్ద ఆర్థి క శక్తివంత దేశంగా అవతరించిందని నీతి ఆయో గ్ కార్యనిర్వాహణాధికారి (సిఇఒ) బివిఆర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ కీలక మైలురాయి సాధన దిశలో మనం జపాన్‌ను వెనకకు నెట్టివేశామని వివరించారు. ఇది మనకు మనం చెప్పుకునే ప్రగ తి కాదని, ఐఎంఎఫ్ ఇతర అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వెలువరించిన తాజా గణాంకాల, నివేదికల క్రమంలో వెలుగులోకి వచ్చిన సత్యం అని వివరించారు. తాను ఈ ప్రగతి పథం గురించి వివరిస్తున్న దశలో మన ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో బలోపేతంగా ఉందని తెలిపారు.

ఇది మన నాలుగవ స్థానాన్ని నిర్థారించింది. ఇం తటితో ఆగిపోకుండా మనకు అన్ని రకాలుగా భౌ గోళిక రాజకీయ, ఆర్థిక అనుకూల పరిస్థితులు పలు విధాలుగా ఊతం ఇస్తున్నాయని సిఇఒ చె ప్పారు. అమెరికా, చైనా, జర్మనీ తరువాతి స్థానం మనదే అని, ఈ ప్రగతి పథం వేగం మరింత ఇనుమడిస్తే ఇక మనం వచ్చే రెండేళ్లలోనే మూడవ ఆర్థిక శక్తివంత దేశంగా నిలుస్తామని తెలిపారు. గత ఏడాది చివరి వరకూ ఇండియా జపాన్ కన్నా వెనుక ఉండి, ఐదవ ఆర్థిక శక్తిగా జాబితాలో ఉం ది. అయితే జపాన్‌ను మనం తోసిరాజన్నామని తెలిపారు. ఎప్రిల్‌లో ఐఎంఎఫ్, వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ సంస్థల నివేదిక వెలువడింది. ఇందులో ఇండియా నాలుగవ ఆర్థిక శక్తి కానుందని తెలిపారని గుర్తు చేశారు. దేశ జిడిపి ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో 4.187 బిలియన్ డాలర్లు దాటుతుంది. ఇది జపాన్ ఆర్థిక శక్తిని దాటేయడం కిం దికి తీసుకోవచ్చు. ఇక తలసరి ఆదాయం క్రమంలో భారతదేశ వివరాలు ఐఎంఎఫ్ డేటా ప్రకారం చూస్తే ఏడాదిలో రెండింతలు అయింది. పలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విశ్వసనీయ ప్రతిష్టాత్మక నివేదికలలో కూడా భారత్ అజేయ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న వైనం స్పష్టం అవుతోందని సిఇఒ తెలిపారు.

ఐఎంఎఫ్ తమ ప్రపంచ ఆర్థిక .పరిస్థితి నివేదికలో భారతదేశ ఆర్థిక రంగం 2025 26 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం ఎదుగుదల ఉంటుందని విశ్లేషించింది. నిర్ణీత ఆరున్నర శాతంతో పోలిస్తే కొద్దిగా మందగమనం ఉంటున్నప్పటికీ పరిస్థితి ద్విగుణీకృత రీతిలో ఉందని తెలిపారని సిఇఒ చెప్పారు. ఈ విషయాలన్నింటిని సిఇఒ ఇటీవలి నీతి ఆయోగ్ భేటీలో పమర్పించిన వికసిత్ రాజ్య వికసిత్ భారత్ ఏ2047 నివేదికలో తెలిపారు. ఇంతకు ముందటి వరకూ బలహీన స్థాయి ఐదవ ఆర్థిక శక్తిగా మన దేశందశాబ్ద కాలంలో బలీయ ఆర్థిక శక్తివంత దేశంగా ఎదిగింది. ఇది ఇప్పుడు నాలుగో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారడం తిరుగులేని విజయం అని నీతి ఆయోగ్ నిర్వాహక అధికారి వివరించారు. ఇక భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్ణీత 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుని తీరుతుందని వివరించారు.

క్రెడిట్ మోడీదే: కేంద్ర మంత్రి జితేంద్ర

భారత్ ఇప్పుడు జపాన్‌ను దాటేసి, నాలుగో ఆర్థిక శక్తివంత దేశం అయిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. ఆదివారం జమ్మూకు వచ్చిన ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన సత్ఫలితాలు, సాగిన ప్రగతి ప్రతిఫలంగానే ఇప్పుడు భారత్ ఈ విశిష్టతను సాధించామని మంత్రి తెలిపారు. జాతికి ఇంతటి ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత ఆయనదే అన్నారు.

నీతి ఆయోగ్ నివేదిక క్రమంలో భారత్ ప్రగతి పథం గురించి ప్రపంచానికి తెలిసింది. మన రక్షణ వ్యవస్థను మనం తీర్చిదిద్దుకున్నామని, 2014లో అధికారంలోకి వచ్చినప్పటి పరిస్థితితో పోల్చుకుంటే చాలా వ్యత్యాసం ఉందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం భారత్‌కు కీలకం అని, ఈ దిశలోనే మనం ముందుకు సాగుతున్నామని , ఇప్పుడు మ నం సంపాదించుకున్న 4వ ర్యాంకుతో తేటతెల్లం అయిందని మంత్రి విశ్లేషించారు. నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహమణ్యం వెలువరించిన నివేదికలోని అం శాలు భారతీయులందరికీ సంతోషదాయకం అన్నారు. అన్నింటికి ముందు ఈ శుభవార్త పట్ల తాను ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ప్రధా న మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి అయిన జితేంద్ర సింగ్ చెప్పారు.

# సక్సెస్ కాని అంబానీ వ్యాపారాల గురించి తెలుసా? కారణం ఏంటంటే..



ముఖేష్ అంబానీ ఏ వ్యాపారంలోనైనా రాణించి అక్కడ తన సత్తా చాటుతారు. జియో నుండి కాంపా వరకు దీనికి సజీవ ఉదాహరణలు ఉన్నాయి. కానీ ముఖేష్ అంబానీ వ్యాపార ప్రయాణంలో ఈ వైఫల్యాలు ప్రతి కొత్త ప్రయత్నం విజయానికి..

%ముఖేష్ అంబానీ భారతదేశంలోనే కాకుండా ఆసియాలో కూడా అత్యంత విజయవంతమైన వ్యాపారవేత్తలలో ఒకరు. వీరి కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధనం, టెలికాం, రిటైల్ వంటి రంగాలలో అపూర్వమైన విజయాన్ని సాధించింది. అయితే, అతని వ్యాపార ప్రయాణంలో ఆశించిన విజయాన్ని సాధించని కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో అంబానీ కూడా విఫలమైన వ్యాపారాల గురించి తెలుసుకుందాం. రిలయన్స్ టైమౌట్, రిలయన్స్ ట్రెండ్స్, రిలయన్స్ ఫ్రెష్ మార్కెట్లో తమ పట్టును స్థాపించడంలో విఫలమయ్యాయి.
2008లో ప్రారంభించిన 'రిలయన్స్ టైమ్‌అవుట్' అనేది పుస్తకాలు, సంగీతం, స్టేషనరీ ఉత్పత్తులను విక్రయించే బహుళ-ఫార్మాట్ రిటైల్ స్టోర్. ఒకే పైకప్పు క్రింద విభిన్న ఉత్పత్తుల సౌలభ్యాన్ని వినియోగదారులకు అందించడం దీని లక్ష్యం. అయితే, ఆన్‌లైన్ షాపింగ్ పెరుగుతున్న ట్రెండ్, మారుతున్న కస్టమర్ ప్రాధాన్యతల కారణంగా ఈ మోడల్ విజయవంతం కాలేదు. చివరికి ఈ దుకాణాన్ని 2012లో మూసివేయాల్సి వచ్చింది.
రిలాయంస్ ట్రెండ్స్:
'రిలయన్స్ ట్రెండ్స్' అనేది ఫ్యాషన్, జీవనశైలి విభాగంలో తనను తాను స్థాపించుకోవడానికి ప్రయత్నించిన ఒక దుస్తుల రిటైల్ నెట్‌వర్క్. ఇది పూర్తిగా మూసివేయబడనప్పటికీ, దాని అనేక దుకాణాలను మూసివేయాల్సి వచ్చింది. గత సంవత్సరం కంపెనీ 'సెంట్రో' దుకాణాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. మార్కెట్లో తీవ్రమైన పోటీ, మారుతున్న కస్టమర్ ప్రాధాన్యతలు ఈ బ్రాండ్ విజయానికి ఆటంకం కలిగించాయి.

రిలాయంస్ ఫ్రెష్:'రిలయన్స్ ఫ్రెష్'ను కిరాణా, రోజువారీ అవసరాల రంగంలో ఒక ప్రధాన పాత్రధారిగా మార్చడమే లక్ష్యం. ప్రారంభ దశలో కస్టమర్లను ఆకర్షించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, కాలక్రమేణా ఆశించిన విజయాన్ని సాధించలేకపోయింది. మార్కెట్ పోటీ, కార్యాచరణ సవాళ్ల కారణంగా దీనిని 'రిలయన్స్ రిటైల్' కింద పునర్నిర్మించారు.

ముఖేష్ అంబానీ ఏ వ్యాపారంలోనైనా రాణించి అక్కడ తన సత్తా చాటుతారు. జియో నుండి కాంపా వరకు దీనికి సజీవ ఉదాహరణలు ఉన్నాయి. కానీ ముఖేష్ అంబానీ వ్యాపార ప్రయాణంలో ఈ వైఫల్యాలు ప్రతి కొత్త ప్రయత్నం విజయానికి హామీ కాదని స్పష్టం చేస్తున్నాయి. అయితే, ఈ అనుభవాల నుండి నేర్చుకోవడం అతని వ్యాపార విధానాన్ని మరింత బలోపేతం చేసింది. వైఫల్యాల నుండి సరైన పాఠాలు నేర్చుకుంటే అవి కూడా విజయం వైపు ఒక మెట్టు కావచ్చని ఇది చూపిస్తుంది.
ఆంటిలియా వంటగది హైటెక్ సౌకర్యంతో అమర్చబడి ఉంటుంది. ఇక్కడ ఫుడ్ తయారు చేయడానికి పూర్తిగా ప్రొఫెషనల్ బృందం పనిచేస్తుంది. ఇక నివేదికల ప్రకారం, ప్రతిరోజూ దాదాపు 4000 రోటీలు తయారు చేస్తారని తెలుస్తోంది.ఇందులో సిబ్బంది, అతిథులకు ఆహారం కూడా ఉంటుంది.. ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ నివాసం అయిన ఆంటిలియా ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ముంబై దక్షిణ భాగంలో నిర్మించిన ఈ 27 అంతస్తుల భవనం దాని ఎత్తుకు మాత్రమే కాకుండా దానిలో లభించే సౌకర్యాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ విలాసవంతమైన ఇంటి అంచనా ధర దాదాపు 15,000 కోట్లు. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆంటిలియాలో ప్రతిరోజూ 4000 రోటీలు తయారు చేస్తారు.
ఈ భవనంలో 600 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారట. వారు రాత్రింబవళ్లు కుటుంబానికి సేవ చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల కోసం ఒక మొత్తం అంతస్తు అంకితం చేశారు అంబానీ. దీనిలో వారి జీవనం, ఆహారం, విశ్రాంతి కోసం సరైన ఏర్పాట్లు ఉంటాయి. ప్రతి ఉద్యోగికి ఎయిర్ కండిషన్డ్ గది ఉంటుంది. ఇది అంబానీ కుటుంబం తమ సిబ్బంది సౌకర్యాలను సమానంగా చూసుకుంటుందని స్పష్టం చేస్తుంది.

ఆంటిలియా వంటగది హైటెక్ సౌకర్యంతో అమర్చబడి ఉంటుంది. ఇక్కడ ఫుడ్ తయారు చేయడానికి పూర్తిగా ప్రొఫెషనల్ బృందం పనిచేస్తుంది. ఇక నివేదికల ప్రకారం, ప్రతిరోజూ దాదాపు 4000 రోటీలు తయారు చేస్తారని తెలుస్తోంది.ఇందులో సిబ్బంది, అతిథులకు ఆహారం కూడా ఉంటుంది. రోటీలు తయారు చేయడానికి ఒక ప్రత్యేక చెఫ్, బృందం నియమించింది అంబానీ కుటుంబం. ఈ ప్రయోజనం కోసం ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తారు. ఇది సమయం, శ్రమ రెండింటినీ ఆదా చేస్తుంది.

హోటల్ మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన అభ్యర్థులకు మాత్రమే యాంటిలియాలో పనిచేసే అవకాశం లభిస్తుంది. ఉద్యోగం పొందడానికి, రాత పరీక్ష, ఇంటర్వ్యూ వంటి ప్రక్రియల ద్వారా వెళ్ళాలి. మీడియా నివేదికల ప్రకారం, రోటీ తయారు చేసే చెఫ్ జీతం నెలకు దాదాపు రూ.2 లక్షలు. ఇది కష్టపడి పనిచేయడంతో పాటు, వృత్తి నైపుణ్యానికి కూడా ఇక్కడ చాలా ప్రాముఖ్యత ఇస్తారు.

ఆంటిలియాలో 3 హెలిప్యాడ్‌లు, 168 కార్ల పార్కింగ్, స్పా, థియేటర్, స్విమ్మింగ్ పూల్ వంటి లెక్కలేనన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఇవి దీనిని ఇల్లు మాత్రమే కాదు, ఒక రాజభవనంగా మారుస్తాయి. ఈ ఇల్లు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విలాసానికి, రాచరికానికి చిహ్నంగా పరిగణిస్తారు.

# ప్రపంచంలో తొలి ఏఐ డాక్టర్ ఆస్పత్రి ప్రారంభం.. ఎక్కడో తెలుసా?



ప్రపంచంలోనే మొట్టమొదటిగా, రోగులను పరీక్షించి చికిత్స సూచించే "ఏఐ క్లినిక్"ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చారు. ఈ క్లినిక్‌లో ఏఐ డాక్టర్ రోగి వివరాలు సేకరించి, వ్యాధిని గుర్తించి, చికిత్సలు సూచించగలదు. ఏప్రిల్‌లో ప్రారంభించబడిన ఈ ప్రయోగాత్మక సౌకర్యాన్ని వైద్య చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా ప్రశంసిస్తున్నారు.
%వైద్య సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచం ఒక పెద్ద ముందడుగు వేసింది. సౌదీ అరేబియా (%ఖూా%) కింగ్‌డమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) డాక్టర్ క్లినిక్‌ను ప్రారంభించింది. సౌదీ అరేబియాలో %ూ×% ఆధారిత వైద్య సేవల దిశగా నూతన అడుగు పడింది. ప్రపంచంలోనే మొట్టమొదటిగా, రోగులను పరీక్షించి చికిత్స సూచించే "ఏఐ క్లినిక్"ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చారు. చైనాకు చెందిన సైన్యీ ఏఐ సంస్థతో కలిసి, సౌదీలోని అల్‌మూసా హెల్త్ గ్రూప్ ఈ వినూత్న క్లినిక్‌ను అల్ అహ్సా ప్రావిన్స్‌లో ప్రారంభించింది. ఈ క్లినిక్‌లో ఏఐ డాక్టర్ రోగి వివరాలు సేకరించి, వ్యాధిని గుర్తించి, చికిత్సలు సూచించగలదు.ఏప్రిల్‌లో ప్రారంభించబడిన ఈ ప్రయోగాత్మక సౌకర్యాన్ని వైద్య చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా ప్రశంసిస్తున్నారు. ఈ చౌరవ షాంఘైకి చెందిన వైద్య సాంకేతిక సంస్థ సిని %ూ×%, సౌదీ అరేబియాకు చెందిన అల్మూసా హెల్త్ గ్రూప్ మధ్య సహకారంతో మొదలైంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటిగా, రోగులను పరీక్షించి చికిత్స సూచించే "ఏఐ క్లినిక్"ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చారు.

# నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ ఏమన్నారంటే..?



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీలో శనివారం జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, అనంతరం ప్రధాని నరేంద్ర మోదీని ప్రత్యేకంగా కలుసుకున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.
నీతి ఆయోగ్ చివరి సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బహిష్కరించారు. కానీ నిన్న నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కావడమే కాకుండా.. ప్రధాన మంత్రితో రేవంత్ రెడ్డి సరదాగా గడుపుతూ కనిపించారు. ఏం అద్భుతం జరిగిందో..? నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జిషీట్‌లో రేవంత్ పేరును చేర్చడం వల్లే ఈ పని జరిగిందని అనుకుంటున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు

# సీనియర్ జర్నలిస్టు మునీర్ మృతిపట్ల కేసీఆర్ సంతాపం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్: సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ జర్నలిస్టుల సంఘం నేత ఎండీ మునీర్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. సింగరేణి కార్మికుల నడుమ జీవిస్తూ, వారి సమస్యలను వెలుగులోకి తెస్తూ, నిబద్ధత కలిగిన పాత్రికేయుడిగా సుదీర్ఘ కాలం పనిచేసిన మునీర్ కృషి గొప్పదన్నారు. టీజేఎఫ్ నేతగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో సింగరేణి ప్రాంత ప్రజా సంఘాలను, ఉద్యమ శక్తులను సమన్వయం చేయడంలో, వారిని చైతన్యపరచడంలో జర్నలిస్టుగా ఆయన సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. మునీర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అడవిలో కనిపించిన పురాతన పెట్టె.. ఓపెన్ చేసి చూడగా కళ్లు జిగేల్..



చెక్ రిపబ్లిక్‌లోని క్రోనోస్ పర్వతాల్లో ఇద్దరు హైకర్లు అడవిలోని ఒక ప్రాంతంలో అల్యూమినియం పెట్టెను కనుగొన్నారు. ఆ బాక్స్‌లో బంగారు నాణేలు, ఆభరణాలు, ఇతర వ్యక్తిగత వస్తువులు ఉన్నాయి. అందులోని సంపద విలువ ఎంత ఉంటుంది లాంటి ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం పదండి..చెక్ రిపబ్లిక్‌లోని క్రోనోస్ పర్వతాల్లో ఇద్దరు హైకర్లు అడవిలో ఒక రహస్య అల్యూమినియం బాక్స్ కనుగొన్నారు. ఆ బాక్స్ ఓపెన్ చేయగా వారి కళ్లు చెదిరిపోయాయి. ఎందుకంటే అందులో బంగారు నాణేలు, ఆభరణాలు, ఇతర వ్యక్తిగత వస్తువులు ఉన్నాయి. అందులో 598 బంగారు నాణేలు ఉన్నట్లు తేలింది. ఇవికాక 10 బంగారపు రోల్స్, 17 సిగార్ కేసులు, ఒక చిన్న పౌడర్ కేస్, జుట్టు సవరించుకునే కుంచె ఉన్నాయి. అయితే ఈ సంపదను ఆ హైకర్స్ గుట్టుచప్పుడు కాకుండా దాచుకోకుండా.. హ్రాదెక్ క్రాలోవేలోని ఈస్టర్న్ బొహేమియా మ్యూజియానికి అప్పగించారు.నాణేలను పరీశిలించగా 1921 సంవత్సరం నాటివని తెలిసింది. సుమారు 100 సంవత్సరాలపాటు ఈ నిధి దాచబడి ఉన్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇది ప్రధానంగా యుద్ధం ముందు విపత్కర పరిస్థితుల్లో లేదా రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ముందు లేదా 1945లో జర్మన్లు ఆ ప్రాంతం నుండి వెళ్లిపోయే ముందు దాచినట్లుగా పలు అంచనాలు వేస్తున్నారు.నిధి కనుగొన్న వారు ముందుగా నాణేల నిపుణుడికి వివరాలు ఇచ్చారు. ఆ తర్వాతే పురావస్తు శాస్త్రజ్ఞులు అక్కడికి వెళ్లి పరిశీలన చేపట్టారు అని మ్యూజియం పురావస్తు విభాగ అధికారి మిరోస్లావ్ నోవాక్ చెప్పారు, ఖజానాను ఎవరు ఎందుకు దాచారనే విషయం ఇప్పటికీ రహస్యమే అని దానిని కనుగొనడం అన్నది ఆయన మాటల వెర్షన్. ఆ బంగారు నాణేలు ఎక్కువ భాగం బాల్కన్, ఫ్రెంచ్ దేశాలనుంచి చెందినవిగా చెబుతున్నారు. వాటిల్లో స్థానిక (చెక్) లేదా జర్మన్ నాణేల్లేవు అని అధికారులు వివరించారు. దొరికిన నిధి విలువ భారత కరెన్సీలో దాదాపు 3 కోట్ల రూపాయల పైగా ఉంటుందని అంచనా.కొంతమంది ప్రజలు దీనిని ఒక ధనవంత కుటుంబానికి చెందని ఆస్తిగా భావిస్తుంటే, మరికొందరు దీనిని యుద్ధ కాలంలో సైనికుల దోపిడీ చేసి ఉండొచ్చని అనుకుంటున్నారు. ఈ రహస్య బాక్స్ ప్రాథమికంగా చెక్-పోలండ్ సరిహద్దు ప్రాంతంలో దొరికింది. ప్రస్తుతం ఈ స్థలంలో మరింత పరిశోధన చ

# స్విట్జర్లాండ్‌లో దారుణం.. మంచుకొండల్లో ఐదుగురు స్కీయర్లు మృతి

స్విట్జర్లాండ్‌లోని రింప్‌ఫిష్‌హార్న్ పర్వత సమీపంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఐదుగురు స్కీయర్లు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 4,000 మీటర్ల ఎత్తులో స్కీలు విడిచి ఉన్నట్టు అత్యవసర సిబ్బంది గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను గుర్తించారు. ఈ సంఘటన కాంటన్ వాలాయిస్‌లోని ప్రాసిక్యూటర్ల కార్యాలయం అధికారికంగా ధృవీకరించింది.%స్విట్జర్లాండ్‌లోని రింప్‌ఫిష్‌హార్న్ పర్వత సమీపంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఐదుగురు స్కీయర్లు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 4,000 మీటర్ల ఎత్తులో స్కీలు విడిచి ఉన్నట్టు అత్యవసర సిబ్బంది గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను గుర్తించారు. ఈ సంఘటన కాంటన్ వాలాయిస్‌లోని ప్రాసిక్యూటర్ల కార్యాలయం అధికారికంగా ధృవీకరించింది.ఉత్తర ఇటలీ సరిహద్దుకు సమీపంలోని నైరుతి స్విట్జర్లాండ్‌లోని ప్రాంతంలో గాలి, భూమి శోధనల తర్వాత, రెస్క్యూ సిబ్బంది అడ్లెర్గ్లెట్షర్ హిమానీనదం సమీపంలో మృతదేహాలను కనుగొన్నారు.

# మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..

దేవస్దానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్బగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. %ూఅసష్ట్రతీఖ ్ రాతీఖసవంష్ట్ర%: మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..కర్నూలు, అక్టోబర్06బీ శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహానంది ఆలయ కోనేరు పై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి ఏ సీజన్ అయినా సరే ఒకే లెవెల్లో కొన్ని వందల దశాబ్దాల నుంచి నీటి ప్రవాహంలో ఏమాత్రం తేడా లేదు నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం, కొన్ని వందల ఎకరాలకు నీరు లభిస్తుండటం, నీటి దారులు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అందుకే మహానంది కోనేరులో స్నానం ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు

శ్రీ మహానంది క్షేత్రంలో ఎండాకాలం అయిన వాన కాలం అయిన ఏ కాలం అయిన నీటి ప్రవాహం ఒకే విధంగా ఉబ్ వుండటం ఇక్కడ విశేషం.అందుకే ఈ ఆలయానికి తీర్థ క్షేత్రం అని పేరు కలదు. ఈ క్షేత్రంలోని నీరు ఐదుదారలుగా నితగయ ప్రవహిస్తూ ఉంటుందని స్కందపురాణంలో చెప్పినట్లు ప్రదాన అర్చకులు చెబుతున్నారు.క్షేత్రంలోని కోనేరులో స్నానం చేస్తే అహ్లాదంతో పాటు అనారోగ్యాలు కూడా తొలిగి పోతాయని ప్రచారం కూడా స్దానికంగా పెద్ద ప్రచారం జరుగుతుంది.

దేవస్దానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్బగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తూంది ,ఎలా వస్తూంది అనే విషయం ఇప్పటికీ రహస్యంగా ఇక్కడి ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు.ఎక్కడి నుంచి ఈ ప్రవాహం మొదలౌతుంది అని తెలుసుకోడాని అనేక మంది అనేక ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు ఇప్పటి వరకి లభించలేదు.ఇరవై రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ ఛానల్ అయిన నేషనల్ జియోగ్రాఫి ఛానల్ వారు నీటి రహస్యం ఛేధించడానికి ప్రయత్నించి విఫలం అయ్యారని తెలుస్తుంది.


కోనేరులలో ఉండే నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషదగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.నీటిలో నుంచి చూస్తే క్రింద ఉన్న ఇసుక రాళ్ళు స్పష్టంగా కనిపిస్తూండటం ఇక్కడ గమనించ వచ్చు.ఈ నీళ్ళలో భక్తుల అభరణాలు మిస్ అయిన సందర్భాలలో ఆలయ సిబ్బంది కొద్ది నిమిషాల్లో నీటిలో గుర్తించి బాదితులకు ఇచ్చే వారు.

నల్లమల అటవి ప్రకృతి అందాల మద్య ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ దేవాలయం సందర్శించడానికి అనేక మంది భక్తులు నిత్యం వస్తూ ఉంటారు.మహానంది క్షేత్రంకు ఎపి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు నుంచి భక్తులు అనేక మంది నిత్యం వస్తూ ఉంటారు.క్షేత్రంకు రావటానికి నంద్యాల,కర్నూలు నుంచి బస్సు సౌకర్యం ఉండటంతో క్షేత్రంకు భక్తుల రద్దీ పెరుగుతుంది.



# ఇంట్లో ఈ వస్తువులు ఉన్నాయా.? వెంటనే తీసి బయట పడేయండి..







ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో

ఇంట్లో ఉండే వారు మానసిక, శారీరక ఆరోగ్యంపై వాస్తు ప్రభావం చూపుతుందని నమ్మేవారు మనలో చాలా మంది ఉంటార. వాస్తు శాస్త్రంలో ఇలాంటి ఎన్నో విషయాలను ప్రస్తావించారు. అయితే వాస్తు అనేది కేవలం ఇంటి నిర్మాణంలోనే కాకుండా ఇంట్లో ఉండే వస్తువుల విషయంలోనూ ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాంమనలో చాలా మంది ఇంట్లో విరిగిన దేవుని విగ్రహాలను అలాగే ఉంచుతాం. పూజా గది వరకు అయితే తొలగిస్తుండొచ్చు కానీ. హాల్‌లో గోడకు వేసే దేవుడి సీనరీలకు గురించి పెద్దగా పట్టించుకోరు. అవి ఎలాగైనా పట్టించుకోము. అయితే దేవతా రూపాలున్నా ఓ విగ్రహం కానీ, ఫొటోలు చిరిగినా.. విరిగినా వెంటనే తొలగించాలని చెబుతున్నారు. ఇలాంటి వాటిని ఇంట్లో పెట్టుకుంటే ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని చెబుతున్నారు.పాత న్యూస్ పేపర్లు ఇంట్లో ఉండడం సర్వ సాధారణమైన విషయం. అయితే లెక్కకు మించి పేపర్ కుప్పను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి పత్రికలను అప్పుడు అమ్మేయాలని చెబుతున్నారు. దుమ్ముధూళితో పేరుకుపోయిన న్యూస్ పేపర్స్ ఇంట్లో నెగిటివ్ ఎనర్జీకి కారణమవుతుందని చెబుతున్నారు.చూడ్డానికి వెరైటీగా ఉంటుందని కొందరు ఇంట్లో బ్రహమ్మజెముడు లాంటి ముళ్ల మొక్కను పెంచుకుంటుంటారు. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని, ఇలాంటి మొక్కలు ఇంట్లో ఉంటే వెంటనే తొలగించాలని వాస్తు పండితులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటి లోపల ఇలాంటి మొక్కలు పెంచితే.. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు. ఇక వాస్తు శాస్త్ర ప్రకారం ఇంట్లో విరిగిన తాళాన్ని ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా పనిచేయని, విరిపోయిన తాళం ఇంట్లో ఉంటే.. జీవితంలో సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతాయని, కెరీర్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెబుతున్నారు.

ఇక ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పనిచేయని గడియారం ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆగిపోయిన వాచ్ నిశ్చలతకు చిహ్నంగా పరిగణిస్తారు. కాబట్టి ఇంట్లో ఉన్న ప్రతీ గడియారం కచ్చితంగా నడిచేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు వాస్తు శాస్త్రాలు, కొందరు వాస్తు నిపుణులు చెప్పిన అభిప్రాయాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలకు సంబంధించి టీవీ9 ఎలాంటి బాధ్యత తీసుకోదని రీడర్స్ గమనించాలి.

# తెలంగాణ దేవుళ్లకు ఐటీ షాక్.. కొమురవెల్లి మల్లన్న సహా పలు ప్రముఖ దేవాలయాలకు నోటీసులు







తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.తెలంగాణ దేవుళ్లకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అదేంటి దేవుళ్లకు ఐటి షాక్ ఏంటని పరేషాన్ అవుతున్నారా.. నిజమే తెలంగాణలో ప్రముఖ దేవులందరికి ఐటి శాఖ నోటీసులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో దేవుళ్ళకే ఐటీ నోటీసులు అన్న చర్చ ప్రారంభమైంది. ఆదాయపు పన్ను కట్టాలంటూ ఆలయాలకు ఐటీ నోటీసులు ఇవ్వటంతో సంచలనం గా మారింది. ప్రముఖ దేవస్థానం కొమురవెల్లి మల్లన్నకు రూ.11 కోట్లు కట్టాలంటు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. కొమురెల్లి మల్లన్న దేవాలయానికి కాదు తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న టెంపుల్ తో పాటు చదువుల నిలయమైన బాసర సరస్వతి ఆలయానికి సైతం నోటీసులు పంపింది ఆదాయపన్ను శాఖ.

**దేవాలయా లే టార్గెట్**

తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వేములవాడ రాజన్న, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు కూడా నోటీసులు అందాయి.మరోవైపు ఆలయాలకు ఐటీ నోటీసులు అందడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్టు ఆలయాలపై కఠిన వైఖరిని అవలంభించడం సమంజసం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కుజ దోష నివారణకు మంగళవారం ఉపవాస దీక్ష, పూజ విధానం ఏమిటంటే?



ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మంగళవారం హనుమంతుడికి అంకితం చేయబడింది. ఈ రోజున ఉపవాసం, పూజలు చేయడం ద్వారావ్ బజరంగబలి ఆశీర్వాదం పొందవచ్చు అని భక్తుల నమ్మకం. ప్రతిరోజూ హనుమంతుడిని పూజించినప్పటికీ, మంగళవారం రోజున చేసే హనుమంతుని ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శనిదోషం ఉన్నవారు మంగళవారం ఉపవాసం ఉంటే శనిదోషం తొలగిపోతుందని విశ్వాసం.

**మంగళవారం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు**

ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. హనుమంతుడిని సంకట మోచనుడు అని పిలుస్తారు. అందుకే మంగళవారం హనుమంతుడిని పూజించి ఉపవాసాన్ని పాటించడం ద్వారా అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం.

**ఉపవాస దీక్ష ఎలా చేపట్టాలంటే**

ఏ నెలలోనైనా శుక్ల పక్షంలోని మొదటి మంగళవారం నుండి మంగళవారం ఉపవాస దీక్ష ప్రారంభించవచ్చు, 21 రోజుల పాటు ఉపవాసం చేయడం అత్యంత ఫలవంతం. 21 రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పఠించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాదు మంగళవారం నాడు బజరంగ బాన్, సుందర కాండను పఠించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

**మంగళవారం పూజ విధానం ఏమిటి?**

మంగళవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఉపవాస దీక్ష మొదలు పెట్టండి. ఇంటి ఈశాన్య మూలలో ఒక పీఠాన్ని ఎర్రటి వస్త్రాన్ని పరచి, హనుమంతుడి చిత్రాన్ని ఉంచాలి. హనుమంతునితో పాటు సీతారాములను పూజించడం ద్వారా ఎవరైనా ఉపవాస ఫలితాలు త్వరగా పొందుతారు. నైవేద్యంలో భాగంగా బూందీ లడ్డూలను నైవేద్యంగా సమర్పించాలి. నైవేద్యం పెట్టె ఆహారంలో తులసి ఆకులను వేయడం అత్యంత ఫలవంతం.

బజరంగ బలికి తులసి ఆకులంటే చాలా ఇష్టమని విశ్వాసం. పూజ సమయంలో సింధూరాన్ని సమర్పించండి. అంతేకాదు పూజలో బజరంగ బలికి ఎర్రటి పువ్వులు సమర్పించండి. పూజ సమయంలో హనుమాన్ చాలీసా తప్పకుండా చదవండి. పూజ చేసి, ఆరతి ఇచ్చి అనంతరం అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సాయంత్రం కూడా మరోసారి బజరంగబలిని పూజించి, ఆరతి ఇచ్చి తర్వాత సాయంత్రం స్వీట్ తో కూడిన భోజనం చేయవచ్చు.

మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

గమనిక: పైన పేర్కొన్న అంశాలను మత గ్రంథాల ఆధారంగా ప్రజల సాధారణ ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించడం లేదు.

# అపజయమెరుగని అవిశ్రాంత గీతం

కవిత్వ వస్తువుకు కాలం చెల్లనంతవరకు కవి హృదయాలు ప్రజ్వరిల్లుతూనే ఉంటాయి. కలం ఎప్పుడూ తనను తాను పదును పెట్టుకుంటూనే ఉంటుంది. సాహిత్యంలో మానవతావాదం అనేది ఉన్నప్పుడు 'స్త్రీవాదం' అనేది ఎందుకు ప్రత్యేకంగా వచ్చిందో తరచి చూడాలి! తన ఉనికి ఒక ప్రశ్నార్థకమయ్యే స్థితిని నిలదీయాల్సి వచ్చిన వర్గం ఏదైనా ఉన్నదా అంటే అదీ ఒక్క స్త్రీ జాతి మాత్రమే. అలా చెప్పాల్సిన పరిస్థితులు వచ్చినప్పుడు వాదాలు వినిపించక ఏం చేస్తారు? అందుకే స్త్రీ వాదం దశాబ్దాలుగా పిడికిళ్ళెత్తుతూనే ఉన్నది.

ఇందుకు ఓ పెద్ద ఉదాహరణ ఈ 'అపరాజిత'. ఎట్లా పరాజితులు? ఎందుకు పరాజితులయ్యారు? ఎవరు పరాజితులను చేస్తున్నారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానంగా ముప్పై ఏండ్ల కవిత్వంగా మనముందుకు వచ్చిందీ 'అపరాజిత'! ఇందులో 93 మంది కవయిత్రులు కవితలై వైవిధ్యమైనరీతిలో చిత్రిక పట్టారు.

'ఇల్లు చూచి ఇల్లాలిని చూడమన్నచోట విల్లంబులైన తనువులు
%అందరి ఔదార్యాలకు సంకేతాలయిన చోట
%నిశ్శబ్ద యుగాలుగా పారి%రా% సొంత ఉనికి కోసం వెదుకులాట

అంటూ 'బ్లో-అవుట్' అవుతుంది ఓ కవయిత్రి. ఈ సామెత గౌరవ సూచకమైందా? అగౌరవ సూచకమైందా? ఇల్లూ- ఇల్లాలు కావాల్సింది ఎవరికి? ఈ ఆలోచన ఉంటే చాలు 'అతడు' 'ఆమె' ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోగలుగుతాడు.

'మాతృత్వమనే మాట
నన్నెందుకో భయపెడుతుంది
మాతృమూర్తివనే కావ్యగానం
నన్నెంతో భ్రమ పెడుతుంది'

ఎంత గొప్ప ఎక్స్‌ప్రెషన్! తల్లి కావడమనేది తనెంతో పవిత్రంగా, ప్రేమగా, ఇష్టంగా అనుకునేమాట ఆడవాళ్లను ఇప్పుడెందుకు కలవర పెడ్తున్నది? పిల్లలు పుట్టకున్నా స్త్రీలనే చేతగానివారిగా చూస్తారు. అమ్మాయిలు పుట్టినా స్త్రీలనే దోషులుగా చిత్రీకరిస్తారు. పిల్లల పెంపకం గురించి స్త్రీలనే నిందిస్తారు. ఇదంతా ఎందుకు? ఈ అన్నిటికీ కారణం కేవలం తల్లి ఒక్కతేనా? ఆడవాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నారని ఇన్ని ఆలోచనలను ఈ కవయిత్రి రేకెత్తిస్తుంది.

'దేవకన్య' అనే కవితలో పెళ్లయిన కొత్తలో మాట్లాడే మాటలకూ, రోజులు గడుస్తుంటే వచ్చే మాటలకూ మధ్య తేడాను, 'ఎంత సున్నితత్త్వం నీలో పూవు అందంగా సిగ్గుపడింది!'


ఇలా మొదలైన కవితతో ఏమో అందాలు చూద్దామా అని తర్వాతి పాదాలను చదవడానికి ఉద్యుక్తులమవుతాం. కవయిత్రి ఏమంటుందో చూడండి.

క్రమంగా భర్త ఎలా చూస్తాడు, ఏం చూస్తాడు, ఎలా పిలుస్తాడనేది చెప్తూ 'నీ ముఖం నాకు చూపించకు కంపరం' అనీ అనగలుగుతాడు. 'ఏయ్ ఒకసారి ఇటు నా దగ్గరికి రా' అనే చూపులనూ, మాటలనూ శూలాలను చేస్తాడు.

ఇలా సాగిన ఈ కవిత ముగింపు చదివితే తప్పకుండా కళ్లు చెమరుస్తాయి.

'గుండె పగిలి
ముక్కలైంది
శాపమోక్షమైన దేవకన్య
నవ్వింది
శపించకుండానే
వెళ్లిపోయింది'

ఇదీ కవిత్వం! చలించలేదూ హృదయం ! ఎన్ని వేలకొలది ముక్కలయ్యే గుండెల్ని చూస్తున్నాం!




తెల్లవారుజామున్నే నిద్రలేచి ఇంటి పనంతా చేసి, ఆఫీసుకు వెళ్లే ఆడవాళ్ల జీవితాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చిన కవిత 'ఉద్యోగిని ఉత్తరం', కన్న తండ్రి ప్రశ్నకు బదులుగా..

'కుళాయిల్లో సన్నగా మొదలైన నీటిధార
ఆఫీసులో
నా డెస్క్ మీద ఫైళ్ల భారాన్ని జ్ఞప్తికి
తెచ్చింది'

అంటూ నడుస్తున్న ఈ కవిత రోజువారీ పనులతో సతమతమయ్యే ఆమెతో పాటు 'ఏంటెనా' తెచ్చే కాలుష్యాన్నీ చెప్తుందీ. 'పరుగెత్తే కాలం వెనుకపడిలేస్తూ ఈ ప్రయాణం' అంటూ 'ఏం రాయమంటావు నాన్నా నా కుశలం'? అన్న ప్రశ్నను సంధిస్తుంది. 168 కవితల్లో ఏవో కొన్ని పంక్తులు అపరాజిత అద్భుతత్వాన్ని ఏం చూపిస్తాయి? ఇందులోని అన్ని కవితలూ ఉదహరించదగినవే !

'తడిసి మోపెడైన కథ', 'నాన్నల్ని కొనాలి కిలో ఎంత?' అని గుట్టులను విప్పి చెప్పాల్సింది చెప్పి 'మొగుడు సీసాతో ఉండగా నేను చాలా రిస్క్ తీసుకుంటాను' అనేంతగా రాసిన కవిత్వమూ ఉంది! సంకుచితత్వాన్ని, కుసంస్కారాన్ని నిలదీసిన కవిత్వమూ ఉంది.

'క్షతగాత్రులైన స్త్రీల శతకోటి చెరలకు ఇక చరమగీతం పాడాలంటూ/ ఆర్తనాదాలు విముక్తి నినాదాలుగా పరిణమించాయి' అంటూ 'విచ్చుకున్న నేత్రాలు' కవిత చెప్తుందో సందేశం! అనాదిగా ఆడవాళ్లను అణిచివేస్తున్నా పట్టించుకోక నడుస్తూనే ఉన్నారు. 'చీకట్లోంచి వెలుతురులోకి' అనే కవిత చూస్తే, 'మనుగడ కోసం పోరాటం/ డార్విన్ పదేపదే గుర్తొస్తున్నాడ'ని మొదలై 'లోపల ఒక ఆలోచన/ అగ్ని పర్వతాన్ని రగిల్చింది/ తెలవారితేగానీ తెలియలేదు/ లావాగా ప్రవహించినచోటల్లా/ పచ్చని జీవితం పర్చుకుంది' అంటూ తన సహనంతో తన తెలివితో తనదైన శ్రమతత్వపు మనస్తత్వంతో ఆడవాళ్లు ఎంత ఉన్నతంగా ఉంటారో చెప్తుందీ కవయిత్రి.

'పొద్దున్నే లేవగానే/ పొగలు కక్కే కాఫీ తాగుతూ/పేపరు చదవాలని నా చిరకాల వాంఛ./ రుచి లేని పచనంతో తన జీవితం వ్యర్థమైందని/శ్రీవారు గాయపరిచినపుడు నా మన సు.. అంటూ 'వంటింటి సూర్యోదయాలు' కవిత కవిత్వమంతా అందరి ఇండ్లల్లో నిత్యం జరిగే తంతు.

'కండ్లు మూసినా తెరిచినా/ రెప్పకూ, రెటీనాకు మధ్య/ ఆడబతుకు వెలుగునీడల చారిత్రక ప్రవాహాలు ఎన్ని ప్రశ్నలు ఎన్ని సంక్షుభిత విషయాలు హృదయాలు ద్రవింపజేసే 'మానవి' కవిత గుండెల్లో ప్రకంపనలు పుట్టిస్తుంది.

'కండలుంటేనే గొప్పా?' కవిత చూడండి.'వాళ్లు సాహస వనితలు/ భయాన్ని కొమ్మలు కొమ్మలుగా నరికి/ మోపు కట్టి మోస్తూ/ చరిత్రకు భవిష్యత్తుకు మధ్య/ కొత్త వంతెన వేయగల సమర్థులని కొత్త ఒరవడినిచ్చే కవిత్వం చదువాలంటే చదువు రావాలిగా! ఇవన్నింటికీ ఈ అపరాజిత ఓ ప్రేరణ!

'నిన్నటిదాకా/ పాదాలకు వెదురు బద్దలు కడితే.' అని మొదలైన నెలపొడుపు కవితలో పంక్తులు చురకత్తులే!' అవయవ మార్కెట్లకు/ నెత్తుటి రాతలకు/ ఆమే అక్రమ రవాణా.. కెమెరా శత్రువు/ కన్ను మనదే/ వేలు మనదే/ ఆమెకు గాయం పాతదే / కత్తులే కొత్త వి' అని కొత్త ఉదయాన్ని కాంక్షిస్తుందీ కవయిత్రి.

'స్త్రీత్వపు కొలమానంగానే మిగలనింక/ నేను అపరాజితను/కనిపించని సంకెళ్లను ఛేదించే కాళిని/ సస్యక్షేత్రాన్ని కాదు / యుద్ధ క్షేత్రాన్ని' అంటూ గళమెత్తిన కవిత్వమున్నదీ 'అపరాజిత'లో!

పోయెటిక్ విజన్‌తోనే కాదు ఒక ప్రత్యేకమైన లైఫ్ విజన్‌తో చదువాల్సిన కవిత్వం ఇదంతా! ఈ 'అపరాజిత' సంకలనానికి ముందుమాటగా 'మౌనాన్ని బద్దలుకొట్టే అపరాజిత' అంటూ ఈ సంకలన సంపాదకురాలు డాక్టర్ కే గీత అన్నట్టు స్త్రీవాదమెక్కడున్నది అనే మాటలకు దీటుగా నిలిచింది.'అపజయమెరుగని అవిశ్రాంత గీతం' అని శిలాలోలిత పీఠిక రాస్తే 'స్త్రీవాద కవిత్వ అడుగు జాడలు' అంటూ చివరలో అభిప్రాయ వీచిక కాత్యాయనీ విద్మహే రాశారు.

ఈ సంకలనంలో లబ్ధప్రతిష్ఠులైన కవయిత్రు లున్నారు, వర్ధమాన కవయిత్రులున్నారు. ఒక్కో కవయిత్రి ఒక్కో ఉద్యమరూపంగా, విప్లవ గీతంలా కనిపిస్తున్న ఈ 'అపరాజిత' సాహిత్యం లో స్త్రీవాద అస్తిత్వ కేతనాన్ని ఎగురవేసింది. 'కంప్యూటర్ కాపురం' అని ఒక కవయిత్రి రాస్తే, 'యస్ నేను ఆడపిల్లని' ఒకరు, 'పులిని నమ్మగరాదు' అని ఒకరు, 'నాకు కొన్ని మగపదాలు కావాలి' అని ఒక కవయిత్రి, 'ఆ నేను ఈ నేను' అని ఒకరు రాశారు. 'కుమ్మరి పురుగు' అని, 'రన్నింగ్ కామెంట్రీ' అనీ 'నేను నేను కాను' అనీ, 'ఆమె నొసటన ఉదయాలు' అనీ, 'వెయ్యిన్నొక్కరాత్రి' అనీ, 'దగ్ధగీతం' అనీ ఇలాంటి శీర్షికలతో కవిత్వం అలరించడం కాదు ఆలోచనల్లో పడేస్తుంది. 'నల్ల పౌర్ణిమ', 'అశ్ర మందారాలు', 'త్రీనాట్స్', 'లోతైన గాయాలు', 'ఆమె నిషేధ స్థలాలు' ఇలా కవితలన్నీ స్త్రీల మనోభావాలను అక్షరీకరించాయి.

# అభివ్యక్తి కవితాంతరంగ శక్తి



మనసులోని భావాలకు రెక్కలు తొడిగితే కవితావిహంగమౌతుంది. అందంగా, బహు చందంగా ఆ రెక్కలు తొడగడమే అభివ్యక్తీకరణ. భావాలను తావిని రువ్వే పువ్వులుగా వికసింపజేస్తే కవితోద్యానమవుతుంది. వాసంత సుమధుర దరహాసంలా ఆ పువ్వులను పూయించడమే అభివ్యక్తీకరణ. కవితావస్తువు సామాన్యమైనదైనా అభివ్యక్తీకరణ తెస్తుంది దానికి నిండుదనం, హుందాతనం. అప్పుడు అవుతుందది అసామాన్యం. అది అక్షరాలను చెక్కి శిల్పసౌందర్యాన్ని పోతపోసి హృదయనేత్రాలను అబ్బురపరుస్తుంది. భావం మేఘమైతే తొలకరి అభివ్యక్తి. అప్పుడే వర్షధారలు సమృద్ధిగా కురిసి కవిత్వపు భూమి సస్యశ్యామలమవుతుంది.

హృదయోద్యానాల నిండా పచ్చని అనుభూతులు పరచుకుంటాయి. కవిత్వపు రాత్రిని అభివ్యక్తి వెన్నెల వెలుగులతో నింపుతుంది. అభివ్యక్తి కవిత్వపు అంతరంగాన్ని అనంతంగా చాటిచెప్పే బృహత్ శక్తి. కవిత్వపు దీపాన్ని వెలుగుతో నింపే చమురు అభివ్యక్తి. అలలు తోడ్కెతే సముద్రం హొయలు బోయినట్టు అభివ్యక్తి తోడ్కెతే కవిత్వమూ హొయలుబోతుంది. అభివ్యక్తీకరణకు మెరుగులు దిద్దాలంటే కావాలి కవి హృదయానికి సాధన, శోధన, జీవితం పట్ల ఆరాధన. కవితాతత్వానికి నిండుదనాన్ని తొడిగి కవిత్వం పట్ల మనిషి మమకారాన్ని పెంచుతుంది. కవిత్వసారాన్నిపంచుతుంది. అందుకే కవిత్వానికి అభివ్యక్తి అంటే ఎంతో మమకారం.

'చంద్రుడు ఇరుసుగా జీవితం తిరుగుతున్నప్పుడు
పూలు చర్చించుకునేవి
ఈ వసంతం ఎప్పుడు వచ్చిందని
అశ్రువు ఇరుసుగా జీవితం తిరుగుతున్నప్పుడు
శిశువులు చర్చించుకుంటున్నారు
ఈ జన్మ ఎందుకు వచ్చింది'
('శేషేంద్ర చమత్కారికలు' నుంచి)

అంటాడు గుంటూరు శేషేంద్రశర్మ. ఎంత అందమైన, అద్భుతమైన అభివ్యక్తీకరణ ఇది!? వైరుధ్యం కనిపించే రెండు వేరువేరు దృశ్యాలను కవిత్వంగా అభివ్యక్తీకరిస్తున్నాడు కవి ఇక్కడ. అందులో ఒక దృశ్యం ఆనందానికి సంకేతమైతే మరో దృశ్యం విషాదానికి సంకేతం. ఇరుసు లేకపోతే చక్రం తిరగదు. చక్రానికి కేంద్రబిందువు ఇరుసు. పూల ఆనందమయ జీవితాలకు ఆనందానికి ప్రతీక అయిన చంద్రుడు కేంద్రబిందు వయ్యాడు. చంద్రోదయవేళ వసంతమాసంలో పూలు ఉబ్బితబ్బిబ్బవుతూ ఆనందమయ జీవితాన్ని గడపడం ఒక దృశ్యంలో కనిపిస్తే కన్నీటి బిందువే పసిపిల్లల జీవితాలకు కేంద్రబిందువైనప్పుడు ఆ దుర్భర జీవితాన్ని తలచుకొని వారు కుమిలిపోవడం మరో దృశ్యంలో కనిపిస్తుంది. సుఖదుఃఖాలు ఇరుసులుగా జీవితచక్రం తిరగడం అందమైన అభివ్యక్తీకరణ. ఇక్కడ రెండు వేరువేరు సందర్భాలలో ఆ సందర్భాలకు తగినట్టుగా ఆలోచనలు మారిపోయాయి. వాతావరణాలు మారిపోయాయి. అమితమైన దుఃఖాన్ని ప్రకటించేందుకు అశ్రువు ఇరుసుగా మారిపోయిందనడం శక్తిమంతమైన అభివ్యక్తీకరణ.

'తాను డెబ్బైవసంతాల
వయసు మీదేసుకున్న జీవనది
కాలం చేసిన గాయంతో/తనిప్పుడు ఒంటరిపాయలా
మా వీధిలోని/ఇంటినుంచి ఇంటికి ప్రవహిస్తుంటుంది
అనుభవాన్నంతా
భుజానికెత్తుకున్నటు వంగిన నడుము
ఎండిన డొక్కలతో
పూటపూటకు ఆకలిగండం గట్టెక్కడానికి
ప్రతి ఇంట్లో/ కంచాల గిన్నెల్లో తాను మెరుపై మెరుస్తుంటుంది
బండలపై మకిలీనే కాదు
బండబారిన మనసుల్ని తుడిచేస్తుంటుంది
ఒక ఉత్తరమై
గుండె తలుపుల్ని తడుతుంది'
('జీవనదిలా' ఖండిక నుంచి)

నిత్యజీవితంలో ఎంతోమంది బ్రతుకులతో మమేకమైపోయే ఒక వృద్ధురాల్కెన పనిమనిషి జీవనచిత్రాన్ని ఆమె పనితనపు కార్యదీక్షకు గౌరవం కల్పించేదిశగా హృదయంగమైన అబివ్యక్తీకరణతో ఆవిష్కరిస్తాడు ఈ. రాఘవేంద్ర. ఇక్కడ అభివ్యక్తీకరణ వృద్ధమహిళ జీవన పార్శ్వాల లోతుల్ని మనముందు నిలిపింది. ఆ పార్శ్వాలలో నిత్యచైతన్యశీలి అయిన జీవనది కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ శ్రమనెరుగక ఆమె ఇంటింటికీ ప్రవహించే పాయ అయి పోతుంటుంది. ఆమె నడుమును వంచేసిన అనుభవమూ కనిపిస్తుంది. ఆకలివేసినప్పుడల్లా ఆమె కంచాల గిన్నెల్లో ఆకలిని తీర్చే ఆనందం వంటి మెరుపైపోతుంటుంది. మురికి పేరుకుపోయిన బండల్ని శుభ్రం చేయడమే కాదు కరడుగట్టిన మనసుల్నీ తుడిచేసేంత మహత్యం కలది ఆమె జీవనశ్కెలి.

ఇంకా ఆమె హృదయంగమైన అక్షరాల్ని తొడుక్కొని గుండె గుండెను తాకే ఉత్తరమూ అయిపోయి తలుపులు తడుతుంది. అందుకే అమె కవిత్వమై పోయింది. ఆ కవిత్వానికి అభివ్యక్తీకరణ తోడ్కెతే అది అనుభూతుల, ఉద్వేగాల ప్రవాహమై కదులుతుంటుంది. అది హృదయతంత్రులపై ఎన్నెన్నో జీవనరాగాలను పలికిస్తూవుంటుంది.


# మనిషి మానసిక పరివర్తనకు పెద్దపీటేసిన నవల

సాహిత్యప్రక్రియల్లో నవల విస్తృతమైన కాన్వాస్ కలిగి ఉంటుంది. సామాజిక రుగ్మతలను విపులంగా లోతుగా చర్చించడానికి అవకాశం కలిగి ఉంటుంది. సమాజం మోస్తున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొని పరిష్కారం వైపునకు ఏ విధంగా అడుగులేయాలో, ఎక్కడనుంచి ఈ చైతన్యం పురుడు పోసుకోవాలో సమగ్రంగా అవగాహన కల్పించేందుకు నవలా సాహిత్యానికి మించిన మరో ప్రక్రియ లేదంటే అతిశయోక్తికాదు.

వంకిరెడ్డి రెడ్డెప్పరెడ్డి 'చెరువు గండి'శీర్షికతో దళిత మహిళ, పెత్తందారీతనం, ఆధిపత్యవాదం, దోపిడీతత్వం, ముప్పేట పెరిగిన భూస్వాముల దుర్మార్గాలను ఎదిరించి, చివరకు వారిలో కనువిప్పు కలిగించే విజయాన్ని ఏ విధంగా సాధించిందో అద్భుతంగా ఆవిష్కరించారు ఈ నవలలో. ఈ నవల 1947 ఆగష్టు 14న మొదలౌతుంది. నేటికీ 75 సంవత్సరాల చరిత్రను ప్రతిబింబిస్తూ మూడుతరాల జీవితాల్ని కళ్ళకు కట్టిస్తూ, సామాజిక పరిణామక్రమాన్ని చర్చిస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, కుల మత వివక్షలు అంతరించి పోకుండా మారాకు తొడుగుతున్న వైనాన్ని, ఆర్థిక దోపిడీకి,శ్రమ దోపిడీకి అలవాటు పడ్డ పెత్తందార్లు చేసే ఆగడాలు, అమానుష చర్యలు, సరికొత్త రూపుదాలుస్తూ పేదలరక్తాన్ని పిండేతీరును ఈ నవలలో రచయిత ఎత్తిచూపారు. 'చెరువు గండి' నవల ఒక ఊరి కథలాగా రాసినా, సమాచారం మాత్రం దేశ కాలమాన పరిస్థితులకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఉంటుంది. ఈ నవలలో ప్రధాన కథాంశం రాయలసీమలోని దుర్గం దగ్గరలో 'చెరువు గండి' అనే గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబానికి, ఒక శ్రామికవర్గ దళిత కుటుంబానికి మధ్య జరిగిన ఘర్షణ, సుధీర్ఘపోరాటమై శ్రామికవర్గం విజయాన్ని సాధించిన అంశాన్ని ఆసక్తికరంగా చిత్రించడం జరిగింది. ఆధిపత్యవాదుల ఆగడాలకు కళ్ళెంవేసే యత్నంలో శ్రమించిన ఓ మహిళ కథగా దీన్ని అభివర్ణించవచ్చు.

ఈ నవలలో కథానాయిక ఎర్రమ్మ. ఈమె ఒక దళిత మహిళ. ఈమె తండ్రి ఇరగన్న. ప్రక్కనే ఉన్న ఉరగుండ్లోల్లపల్లి వాసి శామ్యూల్ అనే ఆయన ఎర్రమ్మకు అక్షరజ్ఞానం అందించిన గురువు. అంతేకాదు ఎర్రమ్మ అక్షరజ్ఞానంతో అన్యాయాలను ఎదిరించి ప్రశ్నించడం నేర్చుకుంది. ఎర్రమ్మ, దాశయ్యలకు ఇద్దరి కొడుకులు, వారిని చదివించారు.ఆ వూళ్ళో దేవస్రష్ట, ఆయన కుమారుడు అగ్నిస్రష్ట, ఆయన కుమారుడు 'రత్నసభారాధ్య'వంశపారంపర్య హక్కుతో పెత్తందారీ వెలగబెడుతూ దోపిడీతనానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ఊరిని వేధిస్తుంటారు. పేద దళితులకు చిన్నచిన్న అప్పులు యిచ్చి ఆస్తులు లాగేసుకుంటూ అక్రమ సంపాదనకు అలవాట్కెపోయారు.దేవస్రష్ట గుండెపోటుతో మరణించాక అగ్నిస్రష్ట ఆగడాలకు హద్దులేకుండా పోయింది. కరణాన్ని అన్యాయంగా చంపిస్తాడు. ఎర్రమ్మ భర్త దాశయ్యను కొట్టించి అవిటివాణ్ణి చేయిస్తాడు. తరువాత ఆ బాధలతోనే దాశయ్య మరణిస్తాడు. అట్లే అగ్నిస్రష్ట రాజకీయ ప్రత్యర్థి చెంగల్రాయుడిని ఖూనీ చేయిస్తాడు. చివరకు తన భార్య అనసూయను బావిలోకి నెట్టి చంపేస్తాడు. ఇట్లా ఊర్లో చాలామంది మహిళలు అగ్నిస్రష్ట బాధితులే.

ఊళ్ళో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు చూస్తూ, వాటిని నిలువరించే శక్తిలేక ఎర్రమ్మ పెద్ద కుమారుడు 'బార్గవ' నక్సల్కెట్లలో కలుస్తాడు. బార్ఘవ అగ్నిస్రష్టను చంపేందుకు ప్లాన్ చేస్తాడు కానీ తృటిలో అగ్నిస్రష్ట తప్పించుకుంటాడు. ఎర్రమ్మ 'వాణ్ని నేను చంపుతాను, వాణ్ని నాకు వదిలేయ'మంటుంది. చివరకు పీడితమహిళల సహకారంతో ఎర్రమ్మఅగ్నిస్రష్టను చంపింది.



అగ్నిస్రష్ట కుమారుడు రత్నసభారాధ్య ఎన్నికల్లో గెలిచి హోంమంత్రి అవుతాడు. ఎట్టకేలకు బార్గవను చంపిస్తాడు. ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో రత్నసభా రాధ్య ఓడిపోతాడు. తరువాత నక్సల్కెట్లు మిలిటరీ దుస్తుల్లో వచ్చి రత్నసభారాధ్యను బంధించి యింటినుండి ఎత్తుకుపోతారు. ప్రజాకోర్టు నిర్వహిస్తారు. ప్రజలు హాజరై అతన్ని చంపమంటారు. కానీ ఎర్రమ్మ అతడిని నలగకుమ్ముతుంది, చంపటానికి ఆమె ఒప్పుకోదు. పార్టీ నాయకులు కూడా ఎర్రమ్మ మాటను అంగీకరించి అతన్ని ప్రాణాలతో వదిలేస్తారు.

తరువాత రత్నసభారాధ్య పునరాలోచనలో పడతాడు. తన నీచ జీవితాన్ని గురించి అసహ్యంగా భావిస్తాడు. ఎర్రమ్మ యింటికిపోయి ఆమె పాదాల మీదపడి తన తప్పులు ఒప్పుకొని తాను మారిపోయిన విషయం చెప్తాడు. తన ఆస్తి మొత్తం 'చెరువు గండి' గ్రామానికి ఖర్చు చేయడానికి నిశ్చయించుకుంటాడు. ఒక పేదింటి అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. ఎర్రమ్మ, రత్నసభారాధ్యలో మానసిక పరివర్తన తేగలిగింది. తరువాత ఎర్రమ్మ ప్రశాంతంగా మరణిస్తుంది.

ఈ నవల విప్లవ భావాలను రాజేసింది కానీ, దళిత వర్గాల్లో ప్రజాస్వామ్య భావాలతో 'మనిషిని చంపడం కాదు ముఖ్యం వారిలో మానసిక పరివర్తన తేవాలనేది ముఖ్యం' అనే సందేశాన్ని చివరకు అందిస్తుంది. ఎర్రమ్మ ఒక సందర్భంలో బలాత్కారానికి గురవుతుంది. కానీ స్త్రీ ఒంటరిగా ఉన్నపుడు పశు బలంతో సెక్స్ పరంగా అనుభవించినంత మాత్రాన శీలం పోయినట్లు కాదనే సందేశాన్ని ఈ నవల అందిస్తుంది. పగ, ప్రతీకారం తీర్చుకోవడం కాదు ముఖ్యం. తప్పు చేసేవాణ్ణి మార్చడం, వాడి మానసిక పరివర్తనలో మార్పు తేవడం ముఖ్యం అనే సందేశాన్ని యిస్తుంది ఈ నవల.

ఈ నవలలో అగ్నిస్రష్ట భార్య అనసూయ కూడా పెద్ద మనసుతో ఆలోచించి ఎర్రమ్మ భర్త దాశయ్య రాసి యిచ్చిన బాండ్లను చాటుగా వారికే యిచ్చేస్తుంది. దానికి కారణం అగ్నిస్రష్ట ఎర్రమ్మను బలాత్కారంతో లొంగదీసుకున్న విషయం తెలిసి తప్పుడు సంబంధం కొనసాగకూడదనే భావనతో ఎర్రమ్మ కుటుంబాన్ని అప్పులనుండి విముక్తి చేస్తుంది.

ఈ నవల ప్రభుత్వంవారు బ్యాంకుల ద్వారా రైతుకూలీలకు అప్పులు ఇప్పించి, ఆడవాళ్ళ అదనపు ఆదాయాన్ని సంపాదించే ఎసలుబాటుతనాన్ని కల్పించడం కూడా ఒక మోసమేననే విషయాన్ని బట్టబయలు చేస్తుంది. బ్యాంకు అప్పుకు వడ్డీ కట్టలేక, ఖర్చులు పెట్టుకొని కలలు కల్లలుగా మిగిలిపోతున్న విషయాన్ని నవలాకారుడు బాగా తెలియజెప్పాడు.

ఎర్రమ్మ నేటి ఓట్ల రాజకీయం రంగుల్ని బయటపెట్టింది. రాజకీయాల్లో పాలకపక్షం, ప్రతిపక్షం తరుపున పోటీ చేసే వాళ్ళిద్దరూ డబ్బున్నవాళ్లే. ప్రజాస్వామ్యాన్ని అస్తవ్యస్తం చేస్తూ ఓట్లను కోట్లతో కొని గెలవాలనుకునేవారే. అంటే ప్రజాస్వామ్యం అసల్కెన విలువల మీద నమ్మకం లేనివాళ్లు, అడ్డదారిలో అందలం ఎక్కాలనుకునేవారు. అది ఒక విధంగా అరిష్టం. ఇది ప్రజల దౌర్భాగ్యం. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆడే ఆట అందరికీ తెలియ చెప్పడానికి ఊతమిచ్చింది ఈ నవల. ఎర్రమ్మ చిట్టచివరకు ఒక పరిపక్వమైన మానసికస్థితి గల శాంతమూర్తిగా మారిపోతుంది. చచ్చిన కొడుకును రత్నసభారాధ్యలో చూచుకుంటున్నాననే స్థితికి చేరుతుంది. "రత్నసభారాధ్య! నీవు నా కొడుకుతో సమానం, నా చనిపోయిన కొడుకుకోసం బతికిన కొడుకును చంపను" అంటూ భూదేవంత ఓర్పు క్షమాగుణం కనబరుస్తుంది ఎర్రమ్మ.

క్షుద్ర రాజకీయాల గుట్టు విప్పడమే కాకుండా, స్వచ్ఛమైన మార్పు మనుజుల్లో రావాలని కోరుకున్న వీరవనిత ఎర్రమ్మ. సమాజంలో దోపిడీ ఆగాలి. కూడు గుడ్డ ఇల్లు విద్య వైద్యం అందరికీ అందుబాటులోకి రావాలనే దేశ సౌభాగ్యాన్ని కాంక్షించిన వనిత ఎర్రమ్మ.

వంకిరెడ్డి రెడ్డెప్పరెడ్డి 'చెరువు గండి' నవలను చైతన్యవంతమైన పోరాటస్ఫూర్తితో, విప్లవ భావాలతో, ప్రజాస్వామ్య విలువలతో, మనిషి మార్పుకు దోహదం చేసే విధంగా తీర్చిదిద్దారు. నేటికాలం ఆర్థిక ప్రలోభాలతో, అన్కెతిక విలువలతో, స్వార్థం పెట్రేగిపోతున్న అప్రజాస్వామ్యంలో కాగిపోతుంది. దీన్ని మార్చడానికి ఎంత్కెనా దోహదపడే విధంగా రచయిత నవల రాశారు. నవల రచనాశ్కెలి పాఠకుణ్ణి వెంటాడే విధంగా ఉన్నది. అందరూ చదవదగినదిగా 'చెరువు గండి' నవలను భావిస్తాను.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు పాదయాత్ర

శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి అనంతరం డ్రైనేజీ మరియు పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు. స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ గారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, దస్తగిరి, ఇమ్రాన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 26వేల కనీస వేతనం ఇవ్వండి




రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థాన ఆలయ ఏవో గారికి,రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్%ఉ%ఔత్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఈ రోజు విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులను ఎ సెక్షన్ వారిని ఆ సెక్షన్ లోనే విధులు నిర్వర్తించేలా చూడాలని,ఇతర సెక్షన్ల బాధ్యతలు ఇవ్వడంతో గందరగోళానికి గురవుతున్నారని అన్నారు.భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్నందున అదనపు సిబ్బందిని నియమించాలని,8 గంటల పనివిధానం అమలుపరచాలని,దేవాలయంలో 8 గంటల పనివిధానం అమలు జరగడంలేదని,రెండు షిఫ్టులు మాత్రమే ఉన్నాయని,అదనంగా పని చేసే వారికి అదనపు వేతనం చెల్లించాలని,కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,కనీస వేతనం నేషనల్ పే స్కేల్ చెప్పిన విదంగా 26 వేల వేతనం ఇవ్వాలని,అప్పుడే రాజ్యాంగం లో చెప్పినట్టు సమానపనికి-సమాన వేతనం నిజమౌతుందని,కార్మికులకు ESI, PF సౌకర్యాలు కల్పించాలని,ప్రమాదభిమా 10 లక్షలు ఇవ్వాలని,దేవస్తానమే ID కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్లూరి.కేతవ్వ,తాళ్లపెల్లి.లచ్చవ్వ,ఆరెల్లి. దేవవ్వ,కడకుంట. మల్లేశ్వరి, గంగాధర.వరవ్వ, శంకర్,పెంట.సరోజన,సముద్రాల.బాగ్యాలక్మి,సింగారం.అరుణ,పెంట.లక్మి,%ఎష్ట్ర%.విజయ,ఎదురుగట్ల.లచ్చవ్వ, గుడిసె.రాజమని తదితర దేవస్థాన పారిశుధ్య కార్మికులు

## యూజీడీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ



డ్రైనేజ్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజ్ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాజు గౌడ్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య అవుట్సోర్సింగ్ కార్మికులు జీతాలు ఈయక పస్తులు ఉంటున్నారు



వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సమయానికి వేతనాలు అందడం లేదు గత ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ 3 నెలలుగా జీతాలు అందక పస్తులు ఉండవలసిన దుస్థితి నెలకొంది ప్రభుత్వ ఆసుపత్రులలో టెక్నీషియన్స్ గా ఎక్స్రే ఈసీజీ ల్యాబ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అవుట్సోర్సింగ్ కార్మికులుగా పేషంట్ కేర్ ఆయాలు శానిటేషన్ సెక్యూరిటీ గా మీరు విధులు నిర్వహిస్తున్నారు . ఆసుపత్రిలో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ నెలసహ కాంట్రాక్ట్ ఉద్యోగులకు నేటి వరకు వేతనాలు చెల్లించలేదు నెల నెల వేతనాలు అందక పోవడం తో కుటుంబాలు గడవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి నెల వేతనాలు చెల్లించాలని కోరిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

## తక్కువ సమయం లోనే ఉన్నత ర్యాంకులు సాధిస్తున్న కొల్లాపూర్ లోని విద్యాసంస్థలు...



కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఏ విద్యాసంస్థలను నెలకొల్పినా అతి కొద్ది తక్కువ సమయం లోనే నిష్ణాతులైన అధ్యాపకులచే విద్య బోధన చేస్తూ ఉన్నత ర్యాంకులు సాధిస్తున్న కొల్లాపూర్ లోని విద్యాసంస్థల నిర్వాహకుల కు అధ్యాపకులకు శ్రీ గాయత్రి విద్యాసంస్థల అధినేత సురగొని శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో బ్రైట్ మైండ్స్ అకాడమీ ఏర్పాటు చేసిన అతి తక్కువ సమయం లోనే వేసవి లో నిర్వహించిన పాలిసెట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థుల ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు.

ర్యాంక్ లు సాధించిన వారికి కొల్లాపూర్ పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ దగ్గర బ్రైట్ మైండ్స్ అకాడమీ వారు ఆదివారం రోజు అభినందన సమావేశం ను ఏర్పాటు చేశారు.

ఇట్టి అభినందన సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గాయత్రి విద్యాసంస్థల అధినేత సురగొని శ్రీనివాస్ గౌడ్ , రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ లు పాలిసెట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గా సురగొని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొల్లాపూర్ లో ఏ విద్యాసంస్థ, అకాడమీ లు ఏర్పాటు చేసినా అతి తక్కువ సమయం లోనే ఉత్తమ ర్యాంకులు సాధించడం కొల్లాపూర్ నైజమని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా బ్రైట్ మైండ్స్ అకాడమీ డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ సాతాపూర్ గ్రామానికి చెందిన జి.శివ స్టేట్ ఎం బి పి సి 883 వ ర్యాంకు ఎంపీసీ లో స్టేట్ 1115 వ ర్యాంకు మొత్తం ఐదువేల లోపు ర్యాంకులు 5 మందికి రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బ్రైట్ మైండ్స్ అకాడమీ అధ్యాపక

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో. ఇల్లు లేని నిరుపేదలు. భూ పోరాటాలకు సిద్ధం





భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ. సుభాష్ చంద్రబోస్ నగర్. మసీద్ బంద. శాఖ నాలుగో మహాసభ. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు. సిపిఐ మండల కార్యాలయం ఇజ్జత్ నగర్ లో ఎస్.కొండలయ్య అధ్యక్షతన జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. సిపిఐ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తా అని చెప్పి. మరిచిపోయింది. ఈ ప్రభుత్వమైనా డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వకపోతే. ప్రభుత్వ భూమిలో. భూ పోరాటాలు చేస్తామని. ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ. ఇప్పటికీ పేదవానికి సొంతిల్లు లేక. అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. 80 ఏళ్ల స్వతంత్ర దేశంలో. ఇల్లు కోసం పోరాటాలు చేయడ కొరకు. ప్రజలు. కమ్యూనిస్టు పార్టీలో. ఎర్రజెండన్న పట్టుకొని కదం తొక్కుతా ఉన్నారు... పేదలకు సొంతింటి కల నెరవేర్చే వరకు. ప్రభుత్వంపై అలుపు ఎరుగని పోరాటాలు చేస్తామని సిపిఐ రామకృష్ణ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం. పేరుకే గొప్ప గాని. మౌలిక వసతులు లేక. ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మౌలిక వసతులను ఏర్పాటు చేయకపోతే. ప్రజా ఉద్యమాలు తప్పవని రామకృష్ణ హెచ్చరించారు.. నూతన కమిటీలను సిపిఐ రామకృష్ణ ప్రకటించారు సుభాష్ చంద్రబోస్ నగర్ శాఖ కార్యదర్శిగా.. బి నారాయణ. సహాయ కార్యదర్శిగా. సాయి తేజ మసీదు బండ శాఖ. కార్యదర్శిగా. సీనయ్య. సహాయ కార్యదర్శిగా. లక్ష్మణులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# వామపక్షక పార్టీలన్నీ ఏకమై ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరవేయాలి కూనంనేని సాంబశివరావు



ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరవేసే లక్ష్యంగా స్వల్ప విభేదాలతో వేరువేరుగా కొనసాగుతున్న వామపక్ష పార్టీలన్నీ ఏకమై ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కోనేటి సాంబశివరావుపిలిపిచ్చారు శ్రామిక కార్మిక కర్షక వర్గ నిరుపేదల పక్షాన ఫలితాలు సాధించేవరకు పోరాడుతూ గత వందేళ్ళ కాలంగా ప్రజల మదిలో నిలిచిపోయింది కమ్యూనిస్టులు మాత్రమే అని ఆయన తెలిపారుఈసీఐఎల్ లోని బంజారా ఫంక్షన్ లో సిపిఐ సహాయ కార్యదర్శి జి దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేడ్చల్ జిల్లా నాలుగవ మహాసభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓవిఎస్ బోస్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు తామే హిందువుల ప్రతినిధిగా పేర్కొంటూ వివిధ వర్గాలు, మతాలు ప్రాంతాల పేరిట మనుషుల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టడం ద్వారా ఓట్లు దండుకొని నీచ రాజకీయాలతో 10 ఏళ్ల పది కేంద్రంలో అధికారం వెలగబెడుతున్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహమై కార్మిక కర్షక శ్రామిక వర్గాలను అణచివేసే దిశగా పాలిస్తూ అత్యంత ప్రమాదకరంగా తయారైంది అన్నారు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఒక్కటి ఒక్కటిగా ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలన్నిటిని అంబానీ ఆదాని లాంటి సంపన్న వర్గాలకు ప్రైవేటీకరణ పేరిట అప్పజెప్పి వారు ఇచ్చే డబ్బులతో ఎన్నికలలో ఓట్లు దండుకుంటున్న బిజెపిని బిజెపిని అంతం చేయాల్సిందే అన్నారు

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిని వారిపై తప్పుడు కేసులు ద్వారా వరవరరావు దివంగత ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వాళ్లను జైల్లో మగ్గిం చేయటము చివరికి ప్రాణాలు తీసే పరిస్థితులు తేవటము లాంటి విధానాలతో బిజెపి ప్రభుత్వం అణిచివేస్తోందన్నారు దోపిడీలు చేసేవారు అధికారంలో ప్రజా పోరాటంలో ఉన్నవారు కారాగారాల్లో ఉండాల్సిన దౌర్భాగ్య స్థితి నెలకొంది అన్నారు ప్రజా సమస్యల సాధనే లక్ష్యంగా తమ జీవితాలను పణంగా పెట్టి తమ వారందరినీ వదిలిపెట్టి అడవుల్లో కాలం గడుపుతూ పోరాటం చేస్తున్న మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరిట హతమార్చే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ చర్చలకు సిద్ధమని కోరుతున్న అవకాశం ఇవ్వటం లేదని అన్నారు ఆదివాసీలంగా ఉగ్ర దాడులను సైతం తమకు అనుకూలంగా మార్చుకున్న బీజేపీ ప్రభుత్వం హిందూ ముస్లిం విభేదాలుగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు

ఉగ్రవాదులకు ప్రాంత తేడాలు ఉండవన్నారు కేవలం ఇస్లాం రాజ్య లక్ష్యంగా నడిపేదానికి పాల్పడుతుంటారని ఇలాంటి ఉదంతాలు అనేక దేశాల్లో తరచు చోటు చేసుకుంటున్నాయి దీనికి దేశంలో వామపక్షలౌకిక శక్తులు అన్ని ఏకం గావాలన్నారు గత పదేళ్ల టిఆర్ఎస్ దుర్మార్గ ప్రజా వ్యతిరేక పాలన తర్వాత పలు హామీలతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పులను సైతం దిగజారిన అప్పులను సరిదిద్దలేక ఊబిలో ఇరుక్కుపోయిందన్నారు

పలు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం అన్ని పథకాలు అర్హులందరికీ దక్కేలా తేడాలు పోరాటం చేయాలన్నారు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు ఓట్ల కోసం మత వైషమ్యాలను రెచ్చగొట్టే తీరును ప్రజల ముందుకు తీసుకెళ్లడానికి కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించే మహాసభల్లో ప్రజా సమస్యలను అధ్యయనం చేసుకుంటూ అనుసరించాల్సిన విధానాల రూపకల్పనతో నిర్మాణాత్మకంగా కదిలే సత్తా కేవలం సిపిఐకి మాత్రమే ఉందన్నారు అధికారంతో పని లేకుండా ప్రజా పోరాటాలు అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తోంది సిపిఐ అని గుర్తు చేశారు గత వందేళ్ళ ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్య ఉంటూ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిలుస్తోంది సిపిఐ ఉద్యమాలు కారణమన్నారు డబ్బులతో నిమిత్తం లేకుండా ఎన్నికలు జరిగితే సిపిఐ అభ్యర్థుల విజయ ఢంకా మోగిస్తుందన్నారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చట్టసభల్లో బలహీనంగా ఉన్నప్పటికీ అన్ని వర్గాలకు సమీకృతం చేస్తూ ముందుకు వెళ్లే సత్తా సిపిఐ కి మాత్రమే ఉందన్నారు గత పదేళ్ల కాలంగా బిజెపి పాలనలో ఆ ప్రజాస్వామిక పాలన కార్మిక శ్రామిక కర్షక వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రిజర్వేషన్లను సైతం ఎత్తివేసే కుటిల యత్నాలకు పాల్పడుతోందని సిపిఐ పోరాడి కేంద్ర ప్రభుత్వాలు తలలు దించి కులగణనకు సిద్ధమయ్యేలా చేసింది సిపిఐ అన్నారు

సిద్ధాంత పరంగా నిస్వార్ధంగా కమ్యూనిస్టులు సమరశీల పోరాట బాట పట్టాలని ఆయన పిలిపించారు అధికారం లేకపోతే కొద్ది కాలానికి కనుమరుగయ్యే పలు పార్టీల తరహాలో కాకుండా సిపిఐ వందేళ్ళ కాలంలో ప్రజల మధ్య నిరంతరం ఉంటూ బలియమైన పార్టీగా నిలిచిందన్నారు గత పది ఏళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలు నిర్బంధానికి గురయ్యారని కార్మిక యూనియన్లు అణిచివేయబడ్డాయని అన్నారు అనంతరం ఓవిఎస్ బోస్ ఎండి యూసుఫ్ లు మాట్లాడారు మహాసభకు ముందుగా ఈసీఐఎల్ చౌరస్తా నుండి సిపిఎస్ శ్రేణులు కార్యస్థల వరకు ఎర్ర జెండాలు చేత పట్టుకుని పార్టీ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు జోహార్లు అర్పించారు

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృథా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం.అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి.తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు.

ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి.

మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి.

# రాజస్థాన్ 'కోట'లో ఆత్మహత్యలు ఆపలేమా?




రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట నగరం దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాల నిలయంగా మారింది. దేశ 'కోచింగ్ రాజధాని'గా పేరొందిన ఈ నగరంలో 2023లో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా, ఈ ఏడాది ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇది జాతీయ స్థాయిలో ఆందోళన రేకెత్తించి, సుప్రీంకోర్టు తీవ్ర విమర్శలు చేసే వరకూ వెళ్లింది.

భారత సుప్రీంకోర్టు కోటలో విద్యార్థుల ఆత్మహత్యల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మే 23న రాజస్థాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు? కోటలో మాత్రమే ఎందుకు? రాష్ట్ర ప్రభుత్వంగా మీరేం చేస్తున్నారు?" వంటి పలు ప్రశ్నలను సంధించింది. అనేక చర్యలు ప్రకటించినప్పటికీ, విద్యార్థుల బలవన్మరణాలు నిరంతరంగా చోటు చేసుకోవడం సుప్రీంకోర్టు జోక్యానికి దారితీసింది.

ఐఐటి, ఎయిమ్స్ వంటి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్న ఆలోచన నుండి 'కోట' ఉద్భవించింది. మాజీ ఇంజనీర్ వి.కె. బన్సాల్‌ను కోట కోచింగ్ పరిశ్రమ పితామహుడిగా పరిగణిస్తారు. ఆయన విజయం బన్సాల్ క్లాసెస్ స్థాపనకు దారితీసింది. ఇది ఇతరులకు నమూనాగా మారింది.తాజా నివేదికల ప్రకారం, కోటలో 250కి పైగా నమోదిత కోచింగ్ సంస్థలు ఉన్నాయి. నమోదు కాని, చిన్నా చితకా కేంద్రాలకు లెక్కే లేదు. అగ్రశ్రేణి కోచింగ్ కేంద్రాలు ఆధునిక తరగతి గదులు, గ్రంథాలయాలు, హాస్టల్ సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ, విద్యార్థుల జీవన పరిస్థితులలో చాలా తేడాలుంటాయి. విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో లేదా పేయింగ్ గెస్ట్ వసతులలో నివసిస్తున్నారు. విద్యా విషయాలపై మాత్రమే దృష్టి ఉంటుంది. %కోట విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. రోజుకు 12-18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూళ్లు, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ, పనితీరు ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తాయి. మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు కోట కోచింగ్‌లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెడతారు. తమ పిల్లలు విజయం సాధించాలన్న ఒత్తిడి ఉంటుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబం, పరిచయస్తులకు దూరంగా ఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది. కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.ఆత్మహత్యల పెరుగుదలకు కారణాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. నిరంతర మూల్యాంకనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడానికి సామాజిక చిన్నచూపు, తల్లిదండ్రుల అపార్థాల కారణంగా సంకోచం ఉంటుంది. కఠినమైన షెడ్యూళ్ల కారణంగా విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడంతో అలసట కలుగుతుంది. ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సిలర్లు, వైద్యుల లభ్యత సరిపోవడం లేదు.విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం, కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యార్థులను విభజించకపోవడం, తప్పనిసరి కౌన్సిలింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సిలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్ కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు "ఆత్మహత్య-నిరోధక" సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో సీలింగ్ ఫ్యాన్‌లకు స్ప్రింగ్-లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా, హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి "దర్వాజే పే దస్తక్" వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల "కాలికా స్క్వాడ్" కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్ట పరంగా, ఈ చర్యలు ప్రశంసనీయమైనప్పటికీ%ొ%అమలులో తరతమ తేడాల వల్ల%ొ%తీవ్రమైన పోటీ, అవాస్తవ అంచనాలు, ఒత్తిడిని నడిపించే వాణిజ్యీకరణ వంటి సమస్యలను పరిష్కరించవనే విమర్శ వినిపిస్తోంది.కోటలో ఆత్మహత్యలను నిరోధించాలంటే వ్యవస్థాగత విద్యా సంస్కరణలు చేపట్టాలి. ఇందులో జె.ఇ.ఇ, నీట్ వంటి వాటి ఏకైక దృష్టిని తగ్గించడం, వృత్తి శిక్షణ, నైపుణ్య ఆధారిత విద్య, చిన్న వయస్సు నుండే ప్రత్యామ్నాయ వృత్తి మార్గాలను ప్రోత్సహించడం వంటివి ఉంటాయి. బట్టీ పట్టడం కాకుండా సామాజిక-భావోద్వేగ అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, జీవిత నైపుణ్యాలను పాఠ్య ప్రణాళికలో చేర్చడం ద్వారా సమగ్ర అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పరీక్షా నిర్మాణాలను, గ్రేడింగ్ విధానాలను తిరిగి మూల్యాంకనం చేసి విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి.తల్లిదండ్రులు, సమాజం ఆలోచనలను మార్చడం అత్యవసరం. విజయం విస్తృత నిర్వచనాన్ని ప్రోత్సహించాలి, తద్వారా ప్రతి బిడ్డ వారి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా విలువైనదిగా భావించే సంస్కృతిని పెంపొందించవచ్చు.మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాల పట్ల అవగాహన కల్పించాలి. అర్హత కలిగిన మనస్తత్వవేత్తలు, మనోవ్యాధి వైద్యులు, కౌన్సిలర్లను విద్యార్థులందరికీ తగినంత సంఖ్యలో సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలి.కోచింగ్ సంస్థలకు స్పష్టమైన నిబంధనలు, జవాబుదారీతనం అవసరం. ప్రస్తుత కొత్త మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి, నిబంధనలను పాటించని వారికి గణనీయమైన జరిమానాలు విధించాలి. హామీతో కూడిన విజయాన్ని వాగ్దానం చేసే తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించాలి. తరగతి పరిమాణాలను పరిమితం చేయాలి, ఆరోగ్యకరమైన విద్యార్థి-కౌన్సిలర్ నిష్పత్తిని తప్పనిసరి చేయాలి, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే మరింత మానవీయ అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించాలి. తమకు సరిపోదని భావించే విద్యార్థులకు సులభమైన నిష్క్రమణ ఎంపికలు, పూర్తి, సకాలంలో రీఫండ్‌లను నిర్ధారించాలి.కమ్యూనిటీ మద్దతును పెంపొందించడం ద్వారా సానుకూల వాతావరణం సృష్టించవచ్చు. విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి, క్రీడలు, కళలు ఇతర పాఠ్యేతర కార్యకలాపాలకు తగిన స్థలాలను కేటాయించి, అవకాశాలను అందించాలి.

# నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?




%భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా.భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు.అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు%ొ%7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు.32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడ32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం%ొ%2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది.వాస్తవం ఏమిటంటేసైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ొ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు.మొదటిది-2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.రెండవది-2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది.


మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి%ొ% కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి%ొ%6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? నాల్గవది-2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది.

# సన్ రైజర్స్ హ్యాట్రిక్... గెలుపుతో సీజన్ కు సైనింగ్ ఆఫ్!
















రైజర్స్అదుర్స్ భారీ అంచనాలతో ఐపీఎల్-18 బరిలోకి దిగి ఆశించిన స్థాయిలో రాణించలేక ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్).. రికార్డు స్కోర్లు చేయడంలో మాత్రం తమకు తామే సాటి అని మరోసారి నిరూపించుకుంది. ఆదివారం ఢిల్లీలో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. 20 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ లీగ్‌లో ఇది మూడో అత్యధిక స్కోరు. ఢిల్లీ: భారీ అంచనాలతో ఐపీఎల్-18 బరిలోకి దిగి ఆశించిన స్థాయిలో రాణించలేక ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్).. రికార్డు స్కోర్లు చేయడంలో మాత్రం తమకు తామే సాటి అని మరోసారి నిరూపించుకుంది. ఆదివారం ఢిల్లీలో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. 20 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ లీగ్‌లో ఇది మూడో అత్యధిక స్కోరు.%హెన్రిచ్ క్లాసెన్ (39 బంతుల్లో 105 నాటౌట్‌బీ 7 ఫోర్లు, 9 సిక్సర్లు) మెరుపు శతకానికి తోడు ట్రావిస్ హెడ్ (40 బంతుల్లో 76, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టారు. కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా.. 18.4 ఓవర్లలో 168 రన్స్‌కు ఆలౌటై 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మనీష్ ఫాండె (37), హర్షిత్ రానా (34లి), సునీల్ నరైన్ (31) కేకేఆర్ ఓటమి అంతరాన్ని తగ్గించారు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో ఉనద్కత్ (3/24), హర్ష్ దూబె (3/34) రాణించారు.

నోకియా రెండో ఓవర్లో సిక్సర్‌తో హెడ్.. దంచుడుకు ముహూర్తం పెట్టగా అదే ఓవర్లో అభిషేక్ శర్మ (16 బంతుల్లో 32బీ 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రెండు బౌండరీలు కొట్టాడు. ఆ తర్వాత హెడ్.. వైభవ్, హర్షిత్ లక్ష్యంగా చేసుకుని వీరబాదుడు బాదడంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు 79/0గా నిలిచింది. 'ట్రావిషేక్' జోడీ 7 ఓవర్లకే 92 పరుగులతో అదిరిపోయే ఆరంభాన్నిచ్చింది. నరైన్ ఏడో ఓవర్లో అభిషేక్ ఔట్ అయినా మూడో స్థానం లో క్లాసెన్ రాకతో కోల్‌కతా బౌలర్ల పరిస్థితి పె నం మీద నుంచి పొయ్యి లో పడ్డట్టైంది. వరుణ్ బౌలింగ్‌లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదడంతో హెడ్ అర్ధ శతకం పూర్తయింది. మరో ఎండ్‌లో క్లాసెన్ వచ్చీ రాగానే కేకేఆర్ బౌలర్లపై పిడుగులా విరుచుకుపడటంతో హైదరాబాద్ 10 ఓవర్లకే 139/1 స్కోరు చేసింది.

హర్షిత్ 11వ ఓవర్లో క్లాసెన్.. 4, 6, 6తో 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఎట్టకేలకు నరైన్ 13వ ఓవర్లో హెడ్‌ను ఔట్ చేయడంతో హైదరాబాద్ రెండో వికెట్ కోల్పోయింది. క్లాసెన్‌తో కలిసి హెడ్ రెండో వికెట్‌కు 35 బంతుల్లోనే 83 రన్స్ జోడించాడు. హెడ్ నిష్క్రమించినా క్లాసెన్ దూకుడు తగ్గలేదు. ఇషాన్ కిషన్ (29) అండగా అతడు మరింత రెచ్చిపోయి ఆడటంతో 15 ఓవర్లకే సన్‌రైజర్స్ 200 దాటింది. రసెల్ ఓవర్లో 4, 6, 4తో 90లలోకి వచ్చిన క్లాసెన్.. వైభవ్ 19వ ఓవర్లో వేసిన ఆఖరి బంతిని మిడ్ వికెట్ దిశగా తరలించి తన కెరీర్‌లో రెండో ఐపీఎల్ శతకాన్ని నమోదుచేశాడు. ఇషాన్‌తో మూడో వికెట్‌కు క్లాసెన్.. 36 బంతుల్లో 83 రన్స్ జతచేశాడు.

సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్: 20 ఓవర్లలో 278/3 (క్లాసెన్ 105లి, హెడ్ 76, నరైన్ 2/42, వైభవ్ 1/39) కోల్‌కతా: 18.4 ఓవర్లలో 168 ఆలౌట్ (మనీష్ 37, హర్షిత్ 34లి, ఉనద్కత్ 3/24, హర్ష్ 3/34).

# లాలూ ప్రసాద్ యాదవ్.. తన కన్న కొడుకును పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించారు?



లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ను ఆర్జేడీ పార్టీ నుండి బహిష్కరించారు. తేజ్ ప్రతాప్ వివాదాస్పద వ్యాఖ్యలు, జగదానంద్ సింగ్ తో వివాదాలు, ప్రధాని మోదీపై విమర్శలు ఈ నిర్ణయానికి కారణాలు. తన సొంత పార్టీ ఎమ్మెల్యేతో వివాదం, వివాహం తర్వాత విడాకుల పిటిషన్ కూడా ఇందుకు దోహదపడ్డాయి. ఈ సంఘటన బీహార్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలను సృష్టించింది.%ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హోలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హోలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.

2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న %% ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.

గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.

# కొచ్చి సముద్రతీరంలో మునిగిన భారీ నౌక.. ప్రమాదకర రసాయనాలు లీకైనట్టు అనుమానం.. హై అలర్ట్ ప్రకటన!




కొచ్చి తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. లైబీరియా దేశానికి చెందిన ఓ భారీ సరకు రవాణా నౌక కొచ్చి తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదానికి గురైంది. దీన్ని గమనించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు నౌకలో ఉన్న సిబ్బందిని రక్షించారు. అయితే నౌకలో భారీగా రయాయనాలు ఉండడంతో సముద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.%లైబీరియా దేశానికి చెందిన 184 మీటర్ల పొడవున్న ఎంఎస్‌సీ ఎల్సా-3 నౌక శుక్రవారం విఝింజం పోర్టు నుంచి బయలుదేరింది. అయితే ఈ నౌక, శనివారం మధ్యాహ్నం నాటికి కొచ్చిన్ ఓడరేవుకు చేరుకోవాల్సి ఉంది. అయితే, కొచ్చి తీరానికి ఇంకా 38 నాటికల్ మైళ్ల దూరం ఉండగా ఈ నౌక ప్రమాదానికి గురైంది. పడవ మొత్తం సముద్రంలో మునిగిపోయింది. నౌక సముద్రంలో మునగడాన్ని గమనించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. నౌకలో ఉన్న 24 మంది సిబ్బందిని సురక్షితంగా కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఈ విషయాన్ని ఇండిన్ కోర్టు గార్డు అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.అయితే, ప్రమాదానికి గురైన నౌకలో మొత్తం 640 కంటెయినర్‌లు ఉన్నట్టు తెలుస్తోంది. వాటిలో 13 కంటెయినర్లలో ప్రమాదకర రసాయనాలు ఉన్నాయని.. 12 కంటెయినర్లలో కాల్షియం కార్బైడ్, మిగతా కంటెయినర్స్‌లో 84.44 మెట్రిక్ టన్నుల డీజిల్, 367.1 మెట్రిక్ టన్నుల ఫర్నేస్ ఆయిల్ ఉన్నట్లు ఇండియన్ కోస్ట్ గార్డ్స్ గుర్తించారు. ఈ రసాయనాలు లీకైతే సముద్ర జలాలు తీవ్రంగా కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.